


# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక | ప్రశ్నించడం మన హక్కు




సంపుటి : 12 సంచిక : 139 పేజీలు :8 | సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) | ప్రచురణ : విశాఖపట్నం | శనివారం 24 జనవరి 2026 | వెల : 1/-రూ ॥

VOLUME :12 ISSUE :139 PAGES :8 | EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) | PUBLISHED : VISAKHAPATNAM | SAT 24 JANUARY 2026 | PRICE : 1/- RS

Simultaneously Published form Visakhapatnam,Kakinada,Bapatla,NarasaraoPeta,Ongole,YSR Kadapa,Circulated by :Srikakulam,manyam,Vizianagaram,East Godavari,West Godavari,Eluru,Guntur,SPSR Nellore,Tirupati,Chittor,Kurnool,Anantapur

## అమెరికా టారిఫ్‌లపై కనీసం నోరెత్తరు

### మోడీ సర్కార్‌పై రాహుల్ గాంధీ ఫైర్



**పెన్ పవర్ డెస్క్:** మోడీ సర్కార్‌పై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ విమర్శలు గుప్పించారు. మోడీ పరిపాలనలో భారత ఆర్థిక వ్యవస్థ డెడ్ ఎకానమీగా మారిందని విమర్శించారు. అమెరికా సుంకాలు భారత వస్త్ర పరిశ్రమను తీవ్రంగా దెబ్బ తీస్తున్నాయని.. వస్త్ర ఎగుమతిదారులకు కేంద్రం ఆదుకోవడం లేదని మండిపడ్డారు. భారత ఆర్థిక వ్యవస్థపై భారం పడుతున్న సుంకాల సమస్యను మోడీ సర్కార్ పరిష్కరించడం లేదని నిప్పులు చెరిగారు. హర్యానాలోని ఒక వస్త్ర కర్మాగారాన్ని శుక్రవారం (జనవరి 22) రాహుల్ గాంధీ సందర్శించారు.

- మిగతా2లో

## ట్రంప్ వ్యాఖ్యలు పూర్తిగా అబద్ధం



- తన వల్లే ఇరాన్‌లో 800 మందికి పైగా ఉరిశిక్షలు ఆగిపోయాయన్న ట్రంప్
- తాము మరణ శిక్షల నిర్ణయమే తీసుకోలేదన్న మొవాహెది
- తప్పుదారి పట్టించే ప్రచారం చేయవద్దని మీడియాకు విన్నపం

- మిగతా2లో

## భారత బ్యాడ్మింటన్ దశ దిశ మార్చిన క్రీడాకారిణి సైనా



- సైనా నెహ్వాల్‌పై మంత్రి నారా లోకేశ్ ప్రశంసల జల్లు
- భారత బ్యాడ్మింటన్ గతిని మార్చిన క్రీడాకారిణి అని కితాబు
- సైనా క్రీడా ప్రస్థానం యువతకు ఆదర్శమని వెల్లడి
- ఆమె తదుపరి ప్రయాణం విజయవంతం కావాలని ఆకాంక్ష

**పెన్ పవర్ డెస్క్:** ప్రముఖ బ్యాడ్మింటన్ స్టార్ సైనా నెహ్వాల్ ఆట నుంచి వైదొలగిన సందర్భంలో ఏపీ మంత్రి నారా లోకేశ్ ఆమెపై ప్రశంసల వర్షం కురిపించారు. భారత క్రీడా రంగానికి ఆమె చేసిన సేవలు వెలకట్టలేనివని కొనియాడుతూ సోషల్ మీడియా వేదికగా స్పందించారు. సైనా నెహ్వాల్ నిజమైన మార్గదర్శకురాలని, భారత బ్యాడ్మింటన్ దశ దిశను మార్చిన ఘనత ఆమెకే దక్కుతుందని లోకేశ్ పేర్కొన్నారు. కేవలం తన పట్టుదల, అత్యుత్తమ ఆటతీరుతో భారత బ్యాడ్మింటన్‌ను ప్రపంచ స్థాయికి తీసుకెళ్లారని మంత్రి ప్రశంసించారు. సైనా క్రీడా ప్రయాణం

- మిగతా2లో

## మా వైపు నుంచి ప్రయత్నిస్తున్నాం...

### బ్యాంకర్లు కూడా సహకరించాలి

- దావోస్ పర్యటన ముగించుకుని నేరుగా ఎస్ఎల్బీసీ సమావేశానికి హాజరైన సీఎం
- టిడ్కో ఇళ్ల రుణాలకు సంబంధించి సాంకేతిక సమస్యల పరిష్కారానికి చర్యలు
- ఎంఎస్ఎంఈలకు ఊతమిస్తేనే అన్ని రంగాలు అభివృద్ధి చెందుతాయని వెల్లడి
- డ్వాక్రా సంఘాల ఖాతాలపై విధిస్తున్న 15 రకాల ఛార్జీలను తగ్గించాలని సూచన
- రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్‌కు రూ.10 కోట్లు విరాళమిచ్చిన యూనియన్ బ్యాంక్



**పెన్ పవర్ డెస్క్:**"టిడ్కో ఇళ్ల విషయంలో గత ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయకపోవడం వల్ల వేలాది మంది లబ్ధిదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ సమస్యను పరిష్కరించి, పేదలకు అండగా నిలిచేందుకు మా ప్రభుత్వం తరఫున శాయశక్తులా ప్రయత్నిస్తున్నాం. లబ్ధిదారులకు రుణాలు మంజూరు చేసే విషయంలో ఉన్న సాంకేతిక ఇబ్బందులను తొలగించేలా చర్యలు తీసుకుంటున్నాం. ఈ క్రమంలో బ్యాంకర్లు కూడా ఉదారంగా వ్యవహరించి మాకు సహకరించాలి..." అని ముఖ్యమంత్రి చంద్రబాబు బ్యాంకర్లకు పిలుపునిచ్చారు. రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలకు ఆర్థిక భరోసా కల్పించడమే తమ లక్ష్యమని, ఇందుకు బ్యాంకులు పూర్తి స్థాయిలో భాగస్వామ్యం కావాలని ఆయన ఆకాంక్షించారు.దావోస్ పర్యటనను విజయవంతంగా ముగించుకుని శుక్రవారం రాష్ట్రానికి చేరుకున్న ముఖ్యమంత్రి, ఏమాత్రం విశ్రాంతి తీసుకోకుండా నేరుగా సచివాలయంలో జరిగిన 233, 234వ రాష్ట్ర స్థాయి బ్యాంకర్ల (ఎస్ఎల్‌బీసీ) సమావేశానికి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా 2025-26 వార్షిక రుణ ప్రణాళిక అమలు, ఎంఎస్ఎంఈలు, వ్యవసాయ రుణాల తీరుతెన్నులపై సుదీర్ఘంగా సమీక్షించారు.

**ఎంఎస్ఎంఈలే ఆర్థిక ప్రగతికి ఇంజిన్లు**

రాష్ట్రం సర్వతోముఖాభివృద్ధి సాధించాలంటే సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలు (ఎంఎస్ఎంఈ) బలోపేతం కావడం అత్యంత ఆవశ్యకమని సీఎం స్పష్టం చేశారు. అభివృద్ధి ఫలాలు సమాజంలోని అట్టడుగు వర్గాలకు చేరాలంటే ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాలకు చెందిన పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించాల్సిన బాధ్యత బ్యాంకర్లపై ఉందన్నారు.

"బలహీన వర్గాలకు చేయూతనిచ్చే ఎంఎస్ఎంఈలకు ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వండి. వీటిని ప్రోత్సహిస్తే ప్రాథమిక రంగంతో పాటు పారిశ్రామిక, సేవా రంగాలు కూడా సమాంతరంగా అభివృద్ధి చెందుతాయి. పేద, ధనికుల మధ్య అంతరాలు తగ్గాలంటే బడుగు వర్గాలకు ఆర్థిక చేయూత అందాలి," అని చంద్రబాబు దిశానిర్దేశం చేశారు. ఇప్పటివరకు ఎంఎస్ఎంఈలకు రూ. 95,714 కోట్ల మేర రుణాలు జారీ చేసినట్లు బ్యాంకర్లు ఈ సందర్భంగా సీఎంకు వివరించారు.

**నమ్మకమే పెట్టుబడి... బ్రాండింగే బలం**

గత ప్రభుత్వ హయాంలో రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ గాడి తప్పిందని, విచ్చలవిడిగా అప్పులు తేవడం వల్ల వడ్డీ భారం పెరిగిందని సీఎం గుర్తు చేశారు. అయితే, ప్రస్తుతం తమ ప్రభుత్వంపై ఉన్న క్రెడిబిలిటీ కారణంగా తక్కువ వడ్డీలకే రుణాలు తెచ్చుకునే వెసులుబాటు కలిగిందన్నారు.

"క్రెడిబిలిటీ, బ్రాండింగ్‌కు మేం అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నాం. రాష్ట్రంలో రూ.2 లక్షల కోట్ల మేర రుణాలను రీ-షెడ్యూల్ చేసుకునే అవకాశం ఉంది. ఇప్పటి వరకు రూ.49 వేల కోట్ల రుణాలను రీ-షెడ్యూల్ చేయడం ద్వారా రూ.1108 కోట్ల మేర ఆదా చేసుకోగలిగాం," అని సీఎం వివరించారు. ప్రజలకు భరోసా ఇచ్చేలా పాలన సాగుతోందని,

- మిగతా2లో

## జగన్ ఫొటోను తీసేయడం తప్ప కూటమి ప్రభుత్వం చేసిందేమీ లేదు

- చంద్రబాబు చేపట్టిన భూసర్వే ఓ దిక్కుమాలిన సర్వే అన్న పేర్ని నాని
- కూటమి ప్రభుత్వం ఒక్క కొత్త పాస్‌బుక్ అయినా ఇచ్చిందా అని ప్రశ్న
- జగన్ చేపట్టిన సమగ్ర భూ సర్వేలో ఎలాంటి లోపాలు లేవని వ్యాఖ్య



**పెన్ పవర్ డెస్క్:** చంద్రబాబు చేపట్టిన భూ సర్వే దిక్కుమాలిన సర్వే అంటూ వైసీపీ నేత, మాజీ మంత్రి పేర్ని నాని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలనలో రైతులకు ఏ ఒక్క సమస్యనైనా పరిష్కరించిందా అని ప్రశ్నించారు. జగన్ హయాంలో చేపట్టిన

- మిగతా2లో

## నా పరిస్థితే ఇలా ఉంటే కార్యకర్తల గతేంటి?

### హోం మంత్రి అనితపై జేసీ అసంతృప్తి



- తన గన్ లైసెన్స్ రెన్యూవల్ చేయడం లేదని జేసీ ప్రభాకర్ రెడ్డి ఆరోపణ
- ఎన్ని లేఖలు రాసినా హోం మంత్రి అనిత స్పందించడం లేదని వ్యాఖ్య
- ఇది ఎమ్మెల్యేను, తనను అవమానించడమేనని జేసీ ఆవేదన

- మిగతా2లో




## ఇరాన్ పై కమ్ముకుంటున్న యుద్ధ మేఘాలు...

### భారీగా ఆయుధాలు తరలిస్తున్న అమెరికా!

- ఇరాన్ అణు కార్యక్రమం కొనసాగిస్తే మళ్లీ దాడులు తప్పవన్న ట్రంప్
- అమెరికా హెచ్చరికలతోనే ఇరాన్ ఉరిశిక్షలు నిలిపివేసిందన్న వాదన
- మధ్యప్రాచ్యానికి తరలివస్తున్న భారీ యుద్ధ విమాన వాహక నౌకలు
- ఇరాన్ అల్లర్లలో 20 వేల మందికి పైగా మరణించినట్లు అంచనా
- శాంతి స్థాపన కోసం 'బోర్డ్ ఆఫ్ పీస్' ఏర్పాటు చేసినట్లు ప్రకటన

- మిగతా2లో

## కేంద్ర ప్రభుత్వానికి మద్దతు ఉపసంహరించుకోండి



- అమరావతికి రాజధాని హోదా కల్పించడంలో కేంద్రం తాత్సారం చేస్తోందన్న షర్మిల
- రాష్ట్రానికి ప్రాజెక్టులు, నిధులు రావడం లేదని విమర్శ
- మోదీకి మద్దతుగా నిలవాల్సిన అవసరం ఏముందని ప్రశ్న

- మిగతా2లో

## కేటీఆర్ చాలా దుర్మార్గుడు..

### ఆయనకు క్యారెక్టర్ ఎక్కడుంది..?



**పెన్ పవర్ డెస్క్:** బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై ఎంపీ ధర్మపురి అర్వింద్ తీవ్ర విమర్శలు చేశారు. కేటీఆర్ చాలా దుర్మార్గుడు అని.. ఆయనకు క్యారెక్టర్

- మిగతా2లో

## కేరళలో మార్పు అనివార్యం..

### అక్కడ బీజేపీ విజయం ఒక నగరంతో ప్రారంభమైంది



- గుజరాత్‌లోనూ బీజేపీ విజయం ఒక నగరం నుంచే ప్రారంభమైందన్న మోదీ
- కేరళలో ఎల్‌డీఎఫ్, యూడీఎఫ్‌ల అవినీతిని అంతం చేస్తామన్న ప్రధాని
- కేరళ ప్రజలు అభివృద్ధి, సుపరిపాలన ఇచ్చే బీజేపీ వైపు చూడాలని వ్యాఖ్య

- మిగతా2లో

## మేడారం జాతరపై కేంద్రం ఫోకస్..

### రూ.3 కోట్ల 70 లక్షలు విడుదల

- కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ప్రత్యేక చొరవ
- విడుదల చేసిన గిరిజన, పర్యాటక మంత్రిత్వ శాఖలు



**పెన్ పవర్ డెస్క్:** గిరిజన కుంభమేళాగా ప్రసిద్ధి చెందిన ఆసియాలోనే అతిపెద్ద గిరిజన పండుగ మేడారం జాతరకు కేంద్ర ప్రభుత్వం నిధులు విడుదల చేసింది. కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి చొరవతో కేంద్ర పర్యాటక మంత్రిత్వ, గిరిజన మంత్రిత్వ శాఖలు రూ.3 కోట్ల 70లక్షలు విడుదల చేశాయి.

- మిగతా2లో

## ఎడిటర్ వ్యూ

# దేశభక్తిని పొందించిన జనగణమన

భారత జాతీయ గీతంగా జనగణమన 1911లోరవీంద్రనాథ్ ఠాగూర్ రచించిన, మొదటిసారి పాడిన గీతాన్ని 1950 జనవరి 24న రాజ్యాంగ సభ స్వీకరించిన రోజు. జనగణమన భారత జాతీయగీతం. నోబెల్ బహుమతి గ్రహీత, రవీంద్రనాథ్ టాగోర్ రాసిన బెంగాలీ గీతం లోని మొదటి భాగం ఇది. భారత జాతీయగీతం సంస్కృత పద భూయిష్టమైన బెంగాలీ భాషలో ఉంది. 1911 డిసెంబర్ 27 న కలకత్తాలో జరిగిన భారత జాతీయ కాంగ్రెస్ సమావేశంలో మొదటి సారిగా పాడారు. 1912 జనవరి లో ఈ గీతాన్ని "తత్వ భోదిని" అనే పత్రిక "భారత విధాత" అనే పేరుతో ప్రచురించింది. 1950 జనవరి 24 న జాతీయగీతంగా రాజ్యాంగ సభ స్వీకరించింది. ఈ గీతానికి సంగీత బాణీ కూడా ముందుగా ఠాగూర్ సృష్టించారు. బాణీ కనుగుణంగా ఈ గీతాలాపన చేసేందుకు 52 సెకండ్లు పడుతుంది. అప్పుడప్పుడు మొదటి, చివరి పాదాలను మాత్రమే పాడే పద్ధతి కూడా ఉంది. దీనికి 20 సెకండ్లు పడుతుంది. భారతదేశ జాతీయగీతం 'జనగణమన' గీతాన్ని విశ్వకవి రవీంద్రనాథ్ ఠాగూర్ నిజానికి 1911లోనే రాశారు. అదే ఏడాది డిసెంబర్ 27న కోల్‌కతాలో జరిగిన భారత జాతీయ కాంగ్రెస్ సమావేశాలలో కూడా దానిని ఆలపించారు. ఆ తర్వాత కూడా జాతీయోద్యమం నేపథ్యంలో ఆ గీతాన్ని అనేక సార్లు, అనేక వేదికల మీద ఆలపించారు. అయితే ఇప్పుడు మనం వినే ట్యూన్‌లో కాకుండా, నిర్ధిష్టమైన స్వర కల్పన లేకుండా, ఎవరికి నచ్చిన రాగంలో వాళ్లు పాడుకునే వారు. జనగణమనకు ఆ స్వరాన్ని కట్టింది ఒక ఐరిష్ జాతీయురాలైతే... దానికి వేదికైంది చిత్తూరు జిల్లా మదనపల్లె అనే విషయం చాలా మందికి తెలియని తెలియదు. భారత స్వాతంత్రోద్యమాన్ని బలపరిచిన డాక్టర్ అనీబిసెంట్ మదనపల్లెలో థియోసాఫికల్ కాలేజీని స్థాపించారు. ఐరిష్ జాతీయుడైన ప్రముఖ విద్యావేత్త జేమ్స్ హెన్రీ కజిన్స్ దాని ప్రిన్సిపాల్‌గా ఉండేవారు. లండన్ మ్యూజిక్ కాలేజిలో చదువుకున్న ఆయన భార్య మార్గరెట్ కజిన్స్ అక్కడ సంగీతాన్ని నేర్పించేవారు. 1919లో దక్షిణ భారతదేశ పర్యటనలో ఉన్న రవీంద్రనాథ్ ఠాగూర్ ఒకరోజు బెంగళూరు చేరుకున్నారు. అక్కడ ఉన్నపుడే ఆయనకు మదనపల్లె వాతావరణం, జేమ్స్ కజిన్స్ కవిత్వం అంటే చాలా ఇష్టమైన ఠాగూర్, కజిన్స్ అక్కడే ఉన్న విషయం తెలుసుకుని, ఆయన విశ్రాంతి కోసం మదనపల్లెలోని థియోసాఫికల్ కాలేజీ చేరుకున్నారు. ఠాగూర్‌కు ప్రశాంత వాతావరణం కలిగిన థియోసాఫికల్ కాలేజీలో ప్రతి బుధవారం భోజనాల తర్వాత విద్యార్థులంతా కలిసి పాటలు పాడేవాళ్లు. ఆ సమయంలో అక్కడే ఉన్న ఠాగూర్, ఒక కార్యక్రమంలో పాల్గొని, ఆ సందర్భంగా ఆయన స్వయంగా తన గొంతుకతో జనగణమన ఆలపించారు. ఠాగూర్ కంఠస్వరం నుంచి వెలువడిన ఆ పాటకు విద్యార్థులంతా గొంతు కలిపారు. మార్గరెట్ కజిన్స్ కూడా ఆ సమయంలో అక్కడే ఉండి, పాటలోని దేశభక్తిని, జాతీయ భావాన్ని గమనించారు. కానీ అప్పటికి జనగణమనను ఎవరికి వారే తోచిన రీతిలో పాడుకునే వారు. ఎవరూ రాగయుక్తంగా పాడ లేదు. కనుక దానిని తానే స్వరబద్ధం చేయాలని నిర్ణయించు కున్నారు.తెల్లవారి ఆమె ఠాగూర్‌ను కలిసి జనగణమనను స్వరబద్ధం చేయాలన్న తన కోరికను వెలిబుచ్చారు. దీనికి అంగీకరించిన ఠాగూర్, ఆమెకు ఆ పాట అర్థాన్ని వివరించారు. దానికి స్వరం ఎలా ఉంటే బాగుంటుందో సూచించారు. తర్వాత మార్గరెట్ కజిన్స్ తన విద్యార్థినుల సహాయంతో ప్రతి పదానికి అర్థం తెలుసుకుంటూ దానికి. బాణీ సమకూర్చారు. తర్వాత ఠాగూర్‌కు తాను కట్టిన స్వరాన్ని వినిపించారు. కొన్ని చిన్న చిన్న సంగీత పరికరాలతో విద్యార్థులు రాగయుక్తంగా పాడిన జనగణమన గీతాన్ని విన్న ఠాగూర్ ఆమెను ఎంతగానో అభినందించారు. బెంగాల్‌లో పుట్టిన జనగణమన గీతం మదనపల్లెలో స్వరాన్ని సమకూర్చు కున్నది. రవీంద్రనాథ్ ఠాగూర్ మదనపల్లెలో ఉన్న సమయంలోనే ఒక ఉదయాన థియోసాఫికల్ కాలేజీ ప్రాంగణం లోని చెట్టుకింద కూర్చుని జనగణమనను ఆంగ్లం లోనికి అనువదించారు కూడా. ఆ తర్వాత దానిని తన అందమైన చేతిరాతతో రాయడమే కాకుండా, కింది భాగంలో దాని పేరు 'మార్నింగ్ సాంగ్ ఆఫ్ ఇండియా' అని రాశారు. దాని కింద ఫిబ్రవరి 28, 1919 అని రాసి, సంతకం చేసి, మార్గరెట్ కజిన్స్‌కు బహుమానంగా ఇచ్చారు. మదనపల్లె కాలేజీ వదలివెళ్లే ముందు ఠాగూర్ దానిని 'దక్షిణ భారతదేశపు శాంతినికేతన్' అని కీర్తించారు. నిజానికి జనగణమన దేశభక్తి గేయం. 'జన గణ మన' ఇక నుంచీ మన కొత్త గణతంత్ర రాజ్యానికి జాతీయ గీతమనీ, దీన్ని అంతా గౌరవించి ఆదరించాలనీ 1950 జనవరి 24న రాజ్యాంగ సభ అధ్యక్షుడు రాజేంద్ర ప్రసాద్ ఓ ప్రకటన చేశారు. భారతదేశ స్వాతంత్ర్య పోరాటంలో మహోన్నత పాత్ర పోషించిన 'వందేమాతరం' గీతాన్ని కూడా జన గణ మనతో సమానంగా గౌరవించి ఆదరించాలి" అని ఆ రోజున రాజేంద్ర ప్రసాద్ పేర్కొన్నారు. భారతదేశ రాజ్యాంగం ఆర్టికల్ 51ఏలో ఈ గీతాన్ని గౌరవించాలంటూ ప్రజలకు విజ్ఞప్తి చేసిన ప్రస్తావన కనిపిస్తుంది. "ప్రతి పౌరుడూ రాజ్యాంగానికి కట్టుబడి ఉండాలి. జాతీయ పతాకం, జాతీయ గీతం వంటి రాజ్యాంగ ఆదర్శాలు, లక్ష్యాలు, సంస్థలను గౌరవించాలి" అని ఈ చట్టం పేర్కొంటున్నది. ప్రార్థనగా, కృతజ్ఞతగా పఠించే 52 సెకన్ల ఈ చిన్న గీతానికి ఉన్నంత గుర్తింపు , భారత దేశంలో, ప్రపంచంలో కూడా మరే గీతానికీ లేదు. మన జాతీయ గీతం దేశ సమైక్యతకు సరైన ప్రతీకగా నిలిచింది. జాతీయ గీతం, జాతీయ పతాకం పట్ల గౌరవం, ప్రేమాభిమానాలు ప్రదర్శించడమంటే మాతృభూమిని గౌరవించు కోవడమే అవుతుంది. ఇది ప్రతి ఒక్కరిలో దేశభక్తిని, జాతీయ భావాన్ని నింపడానికి ఉపకరిస్తుంది. జనగణమన పాడినప్పుడు దాని అర్థాన్ని కూడా ఒక్కసారి మననం చేసుకోవాలి. దాని నేపథ్యాన్ని, అర్థాన్ని, ప్రాధాన్యతను గుర్తించి, తర్వాత తరం వారికి చేర్చాల్సిన అవసరం అనివార్యంగా ఉంది.

# కేటీఆర్ చాలా దుర్మార్గుడు.. ఆయనకు క్యారెక్టర్ ఎక్కడుంది..?

- మొదటి పేజి తరువాయి

ఎక్కడుంద న్నాడు. బీఆర్ఎస్ హయాంలో హైదరాబాద్‌తో పాటు నిజామాబాద్‌లో కేటీఆర్ వివిధ రకాల నార్కోటిక్ సరఫరా పెంచిండని ఆరోపించారు. జూబ్లీహిల్స్‌లోని పబ్‌లు, క్లబ్‌లలో డ్రగ్స్ సప్లై పెంచిన ఘనత కేటీఆర్‌దని విమర్శించాడు. కేటీఆర్‌ను జైల్లో వేయకపోతే సీఎం రేవంత్ రెడ్డి నూటికి నూరు శాతం అమ్ముడుపోయినట్లేనని అన్నాడు.

శుక్రవారం (జనవరి 23) కోరుట్ల పట్టణంలో పలువురు వ్యాపారవేత్తలు, కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు ఎంపీ అర్వింద్ సమక్షంలో బీజేపీలో జాయిన్ అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాళేశ్వరం పేరుతో కోట్లు మింగింది ఎవరు..? ఢిల్లీ లిక్కర్ స్కామ్ చేసింది ఎవరు..? ఫార్ములా ఈ కార్ రేస్ స్కామ్ చేసిందెవరు..? ఫోన్ ట్యాపింగ్ చేయించిందెవరు..? పదేళ్లు తెలంగాణను దోచుకున్నది ఎవరని ప్రశ్నించారు. బీఆర్ఎస్ పదేండ్ల పాలనలో జరిగిన అవినీతి అక్రమాల్లో కేటీఆర్ హస్తం లేకుంటే ఆయన కాలు ఉందా లేక కేసీఆర్ ముక్కు ఉందా అని ఎద్దేవా చేశారు. సీఎం రేవంత్ రెడ్డి ఇక్కడ కంపెనీలనే దావోస్ తీసుకెళ్లి అక్కడ ఫొటోలు దిగుతున్నాడని.. తెలంగాణకు పెట్టుబడులు వచ్చిందేమి లేదన్నారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు జీవన్ రెడ్డిని సొంత పార్టీ తీవ్రంగా అవమానిస్తోందని అన్నారు. కష్టకాలంలో పార్టీ కోసం నిలబడ్డ జీవన్ రెడ్డిని ఈ వయసులో ఇబ్బంది పెట్టడం భావ్యం కాదని, ఆయనను కూర్చోబెట్టి మాట్లాడి సమస్య పరిష్కరించాలన్నారు. ఇక ఎమ్మెల్సీ ఎల్ రమణ, జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ ఏ పార్టీలో ఉన్నారో వారికి కూడా తెలియదని ఎద్దేవా చేశారు. రైతులకు లాభం చేకూర్చడానికి పసుపు బోర్డు ప్రణాళిక బద్ధంగా పని చేస్తుందని తెలిపారు.

# మా వైపు నుంచి ప్రయత్నిస్తున్నాం... బ్యాంకర్లు కూడా సహకరించాలి

- మొదటి పేజి తరువాయి

బ్యాంకర్లు కూడా అదే నమ్మకంతో ముందుకెళ్లాలని సూచించారు.

**రైతులకు, డ్వాక్రా మహిళలకు దన్ను**

వ్యవసాయ రంగానికి సంబంధించి ఇప్పటివరకు రూ. 2.96 లక్షల కోట్ల రుణాలు ఇచ్చినట్లు బ్యాంకర్లు వెల్లడించారు. అయితే, కౌలు రైతులకు, ప్రకృతి సేద్యానికి మరింత ప్రోత్సాహం అందించాలని సీఎం కోరారు. "డ్వాక్రా సంఘాలను బలోపేతం చేసిన విధంగానే, ఫార్మర్ ప్రొడ్యూసర్స్ ఆర్గనైజేషన్లను (ఫీూం) తీర్చిదిద్దాలి. వన్ ఫ్యామిలీ–వన్ ఎంటర్ ప్రెన్యూయర్ విధానంతో ముందుకెళుతున్నాం. రాష్ట్రంలో ఏ ఒక్కరూ ప్రైవేట్ వడ్డీ వ్యాపారుల వద్దకు వెళ్లే పరిస్థితి రాకూడదు" అని సీఎం స్పష్టం చేశారు. అలాగే, డ్వాక్రా గ్రూపుల బ్యాంక్ ఖాతాలపై ప్రస్తుతం 15 రకాల ఛార్జీలు వేస్తున్నారని, వీటిని తగ్గించి మహిళలకు ఊరట కల్పించాలని బ్యాంకర్లను ఆదేశించారు.

**ఇన్నోవేషన్ హబ్‌కు బ్యాంకుల క్యూ**

రాష్ట్రంలో స్టార్టప్‌ల ప్రోత్సాహానికి ఏర్పాటు చేస్తున్న రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్‌కు బ్యాంకులు పెద్ద ఎత్తున మద్దతు తెలపడంపై సీఎం హర్షం వ్యక్తం చేశారు. అమరావతిలోని ప్రధాన హబ్‌కు యూనియన్ బ్యాంక్, రాజమండ్రికి ఎస్బీఐ, అనంతపురానికి కెనరా బ్యాంక్, విశాఖకు పంజాబ్ నేషనల్ బ్యాంక్, తిరుపతికి ఇండియన్ బ్యాంక్, విజయవాడకు హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకులు సహకారం అందిస్తున్నాయని బ్యాంకర్లు తెలిపారు. లీడ్ బ్యాంకుగా వ్యవహరిస్తున్న యూనియన్ బ్యాంక్, తన సీఎస్సార్ నిధుల నుంచి రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్‌కు రూ. 10 కోట్లు విరాళం ప్రకటించింది. అమరావతిని ఫైనాన్స్ హబ్‌గా మార్చేందుకు బ్యాంకులు తమ కార్యాలయాల నిర్మాణాన్ని వేగవంతం చేయాలని సీఎం కోరారు. భూ రికార్డుల ప్రక్షాళన, క్యూఆర్ కోడ్ ఆధారిత పట్టాదార్ పాస్ పుస్తకాల జారీ ప్రక్రియను వివరించిన సీఎం, బ్యాంకులు కూడా ఖాతాల నిర్వహణలో క్యూఆర్ కోడ్ విధానాన్ని పరిశీలించాలని సూచించారు. ఇకపై జరిగే ఎస్ఎల్బీసీ సమావేశాలకు జిల్లాల కలెక్టర్లను కూడా ఆహ్వానించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో మంత్రులు పయ్యావుల కేశవ్, కొండపల్లి శ్రీనివాస్, సీఎస్ విజయానంద్, వివిధ బ్యాంకుల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వానికి మద్దతు ఉపసంహరించుకోండి

కేంద్ర ప్రభుత్వంపై ఏపీ కాంగ్రెస్ చీఫ్ షర్మిల తీవ్ర విమర్శలు గుప్పించారు. ఏపీకి ఆర్థికసాయం చేయడంలో, అమరావతికి రాజధాని హోదా కల్పించడంలో కేంద్రం తాత్సారం చేస్తోందని మండిపడ్డారు. రాష్ట్రానికి ఎంతో అన్యాయం జరుగుతోందని అన్నారు. కేంద్రాన్ని అభ్యర్థించడం కంటే... కేంద్ర ప్రభుత్వానికి మద్దతు ఉపసంహరించుకోవడమే బెటర్ అని చెప్పారు. కేంద్రం నుంచి రాష్ట్రానికి రావాల్సిన ప్రాజెక్టులు, నిధులు రావడం లేదని షర్మిల అన్నారు. ఇలాంటి సమయంలో ప్రధాని మోదీకి మద్దతుగా నిలవాల్సిన అవసరం ఏముందని ప్రశ్నించారు. రాష్ట్రానికి పూర్తిగా అన్యాయం జరగక ముందే కేంద్ర ప్రభుత్వంతో పోరాడాలని సూచించారు. పేద ప్రజల ఉపాధిని నిర్వీర్యం చేసే జాతీయ ఉపాధి హామీ కొత్త చట్టానికి మద్దతు ఇవ్వడం దారుణమని అన్నారు. కొత్త చట్టంతో రాష్ట్రాలపై పెను ఆర్థిక భారం పడుతుందని చెప్పారు.

# ఇరాన్ పై కమ్ముకుంటున్న యుద్ధ మేఘాలు...

మధ్యప్రాచ్యంలో మరోసారి యుద్ధ మేఘాలు కమ్ముకుంటున్నాయా? అంటే అవుననే సంకేతాలు వెలువడుతున్నాయి. స్విట్జర్లాండ్‌లోని దావోస్‌లో జరుగుతున్న వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్‌లో పాల్గొన్న అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్.. ఇరాన్ లక్ష్యంగా మరోసారి తీవ్ర హెచ్చరికలు జారీ చేశారు. ఇరాన్ తమ అణు కార్యక్రమాన్ని పునరుద్ధరిస్తే, అమెరికా నుంచి మరోసారి భీకర దాడులను ఎదుర్కోవాల్సి వస్తుందని ఆయన స్పష్టం చేశారు. అణు ఆయుధాల తయారీకి ఇరాన్ ప్రయత్నిస్తే సహించేది లేదని, అవసరమైతే సైనిక చర్యకు వెనుకాడబోమని ట్రంప్ తేల్చిచెప్పారు.

**సైనిక మోహరింపుతో ఉద్రిక్తత**

ట్రంప్ హెచ్చరికలకు తగ్గట్టుగానే క్షేత్రస్థాయిలో అమెరికా సైనిక కదలికలు వేగవంతమయ్యాయి. అత్యాధునిక యుఎస్ఎస్ అబ్రహం లింకన్ ఎయిర్‌క్రాఫ్ట్ క్యారియర్ స్ట్రైక్ గ్రూప్‌ను అమెరికా అరేబియన్ సముద్రం/పర్షియన్ గల్ఫ్ దిశగా తరలిస్తోంది. దీనికి తోడు ఎఫ్–15ఈ స్ట్రైక్ ఈగల్ జెట్‌లు, గగనతలంలోనే ఇంధనం నింపే కేసీ–135 ఎయిర్‌క్రాఫ్ట్‌లను అమెరికా సిద్ధం చేసింది. ఇరాన్ క్షిపణి దాడులను సమర్థంగా ఎదుర్కొనేందుకు థాడ్ (ఽనాూాణ), పేట్రియాట్ వంటి శక్తివంతమైన యాంటీ మిస్సైల్ సిస్టమ్స్‌ను మధ్యప్రాచ్యంలో మోహరించారు. ఇజ్రాయెల్, ఖతార్ వంటి మిత్రదేశాల్లో కూడా రక్షణ వ్యవస్థలను అమెరికా మరింత పటిష్టం చేయడం గల్ఫ్ ప్రాంతంలో నెలకొన్న ఉద్రిక్తతకు అద్దం పడుతోంది.

**అణు కేంద్రాలపై ఆందోళన**

గత ఏడాది జూన్‌లో అమెరికా ఇరాన్ అణు కేంద్రాలపై దాడులు జరిపిన సంగతి తెలిసిందే. ఫోర్డో అణు కేంద్రంపై జరిగిన బంకర్ బస్టర్ దాడుల తర్వాత అక్కడి నుంచి సుమారు 400 కిలోల సుసంపన్న యురేనియం అదృశ్యమైందన్న వార్తలు ఆందోళన కలిగిస్తున్నాయి. గత ఏడు నెలలుగా అంతర్జాతీయ అణు శక్తి సంస్థ తనిఖీలు నిలిచిపోవడంతో ఇరాన్ రహస్యంగా అణు ఆయుధాలను తయారు చేస్తోందా అన్న అనుమానాలు బలపడుతున్నాయి.

**శాంతి చర్చలకు అవకాశం ఉందా?**

యుద్ధ వాతావరణం కనిపిస్తున్నప్పటికీ, ట్రంప్ 'బోర్డ్ ఆఫ్ పీస్' అనే కొత్త అంతర్జాతీయ సంస్థను ప్రకటించడం ఆసక్తికరంగా మారింది. గాజా సమస్యతో పాటు ప్రపంచవ్యాప్తంగా శాంతి స్థాపనకు ఈ సంస్థ కృషి చేస్తుందని ఆయన చెప్పారు. అయితే, ఇరాన్ తన ప్రాక్సీల ద్వారా హోర్ముజ్ జలసంధిలో నౌకలను అడ్డుకోవడం లేదా ప్రతీకార దాడులకు దిగడం వంటివి చేస్తే పరిస్థితి చేజారిపోయే ప్రమాదం ఉంది. ఇజ్రాయెల్ కూడా తమ ఐరన్ డోమ్, అరో సిస్టమ్స్‌తో అప్రమత్తంగా ఉంది. మొత్తానికి ట్రంప్ మాటల్లో బెదిరింపులు ఉన్నప్పటికీ, చర్చలకు కూడా దారులు తెరిచే ఉంచినట్లు విశ్లేషకులు భావిస్తున్నారు.

# ట్రంప్ వ్యాఖ్యలు పూర్తిగా అబద్ధం

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన వ్యాఖ్యలను ఇరాన్ ఖండించింది. తన జోక్యం వల్లే ఇరాన్‌లో 800 మందికిపైగా నిరసనకారుల ఉరిశిక్షలు ఆగిపోయాయని ట్రంప్ పేర్కొనడంపై ఇరాన్ న్యాయవ్యవస్థకు చెందిన అగ్ర ప్రాసిక్యూటర్ మొహమ్మద్ మొవాహెది తీవ్రంగా స్పందించారు. ట్రంప్ వ్యాఖ్యలు పూర్తిగా అబద్ధాలని ఆయన స్పష్టం చేశారు.

నిరసనకారులకు సామూహికంగా మరణ శిక్షలు విధించాలనే నిర్ణయమే ఇరాన్ ప్రభుత్వం ఎప్పుడూ తీసుకోలేదని మొవాహెది తెలిపారు. ఎవరికీ ఉరిశిక్షలు విధించలేదని, అరెస్టయిన వారి సంఖ్య కూడా ట్రంప్ చెప్పినంత పెద్దగా లేదన్నారు. ఈ విషయంలో తప్పుడు వార్తలు, తప్పుదారి పట్టించే ప్రకటనలు ప్రచారం చేయొద్దని అంతర్జాతీయ మీడియాను ఆయన కోరారు.

ఇదే అంశంపై ట్రంప్ గురువారం మీడియాతో మాట్లాడుతూ.. ఇరాన్‌లో వందల మంది నిరసనకారులకు విధించబోయే ఉరిశిక్షలను అమెరికా ఒత్తిడి కారణంగా అక్కడి అధికారులు రద్దు చేశారని వ్యాఖ్యానించారు. తాను జోక్యం చేసుకోకపోయి ఉంటే 800 మందికి పైగా ప్రాణాలు కోల్పోయేవని, తీవ్ర చర్యలు తీసుకుంటామని హెచ్చరించడంతో ఇరాన్ పాలకవర్గం వెనక్కి తగ్గిందని ట్రంప్ తెలిపారు. అయితే, ఈ వ్యాఖ్యలను ఇరాన్ ప్రభుత్వం పూర్తిగా ఖండిస్తూ, అవి వాస్తవానికి దూరమని స్పష్టం చేసింది.

# కేరళలో మార్పు అనివార్యం..

గుజరాత్‌లో బీజేపీ విజయం ఒక నగరం నుంచి ప్రారంభమైందని, అదే తరహా విజయం కేరళలోనూ పునరావృతమవుతుందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పేర్కొన్నారు. ఇటీవల తిరువనంతపురం నగరంపాలక సంస్థ ఎన్నికల్లో బీజేపీ సాధించిన అద్భుత విజయాన్ని ఆయన గుర్తు చేశారు. ఈ సందర్భంగా తిరువనంతపురంలో నిర్వహించిన ర్యాలీలో ప్రసంగిస్తూ, కేరళలో మార్పు అనివార్యమని ఆయన జోస్యం చెప్పారు. కేరళలో అధికారంలో ఉన్న లెఫ్ట్ డెమొక్రటిక్ ఫ్రంట్ (ఎల్‌డీఎఫ్), కాంగ్రెస్ నేతృత్వంలోని యునైటెడ్ డెమొక్రటిక్ ఫ్రంట్ (యూడీఎఫ్)ల అవినీతిని అంతం చేస్తామని ఆయన స్పష్టం చేశారు. రానున్న అసెంబ్లీ ఎన్నికలు రాష్ట్ర రాజకీయ పరిస్థితులను పూర్తిగా మార్చివేస్తాయని ఆయన అన్నారు. ఇప్పటివరకు కేవలం రెండు కూటములను మాత్రమే చూశారని ఎల్‌డీఎఫ్, యూడీఎఫ్‌లను ఉద్దేశించి విమర్శించారు. ఈ రెండు కూటములు రాష్ట్రాన్ని నాశనం చేశాయని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. కేరళ ప్రజలు మూడో ప్రత్యామ్నాయం వైపు చూస్తే అభివృద్ధి, సుపరిపాలన సాధ్యమవుతాయని బీజేపీని ఉద్దేశించి అన్నారు. ఎల్‌డీఎఫ్, యూడీఎఫ్‌ల జెండాలు మాత్రమే వేరని, వారి అజెండా మాత్రం ఒక్కటేనని ఆయన విమర్శించారు. ప్రజల అభివృద్ధికి తోడ్పడే ప్రభుత్వం ఇప్పుడు అవసరమని, ఆ బాధ్యతను బీజేపీ తీసుకుంటుందని ఆయన భరోసా ఇచ్చారు. బీజేపీపై నమ్మకం ఉంచి కేరళ ప్రజలు తమతో కలిసి రావాలని ఆయన పిలుపునిచ్చారు. "శబరిమలలో జరిగిన బంగారం దొంగతనంపై విచారణ జరిగేలా చూడటం ఈ మోదీ హామీ" అని ఆయన వ్యాఖ్యనించారు.

# భారత బ్యాడ్మింటన్ దశ దిశ మార్చిన క్రీడాకారిణి సైనా

- మొదటి పేజి తరువాయి

ఎంతోమంది భారతీయ యువతలో స్ఫూర్తి నింపిందని, పెద్ద కలలు కనేలా చేసిందని తెలిపారు. మైదానంలో భయం లేకుండా ఎలా పోటీపడాలో నేటి తర్వానికి ఆమె నేర్పించారని అన్నారు. సైనా వదిలి వెళుతున్న ఈ గొప్ప వారసత్వానికి దేశం ఎప్పుడూ రుణపడి ఉంటుందని లోకేశ్ అభిప్రాయపడ్డారు. ఆమె తన తదుపరి జీవితంలోనూ మరిన్ని విజయాలు సాధించాలని, భవిష్యత్తు సాఫీగా సాగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు నారా లోకేశ్ తన సందేశంలో వెల్లడించారు.

# నా పరిస్థితే ఇలా ఉంటే కార్యకర్తల గతేంటి?

టీడీపీ సీనియర్ నేత, తాడిపత్రి మున్సిపల్ ఛైర్మన్ జేసీ ప్రభాకర్ రెడ్డి మరోసారి తనదైన శైలిలో వార్తల్లో నిలిచారు. ఈసారి ఏకంగా సొంత పార్టీకి చెందిన హోం మంత్రి వంగలపూడి అనితపైనే ఆయన బహిరంగంగా అసంతృప్తి వ్యక్తం చేశారు. తన గన్ లైసెన్సును రెన్యూవల్ చేయడం లేదంటూ మంత్రి తీరుపై అసహనం వ్యక్తం చేశారు. ఎన్నిసార్లు లేఖలు రాసినా హోం మంత్రి పట్టించుకోవడం లేదని, ఇది తనను, స్థానిక ఎమ్మెల్యేను అవమానించడమేనని ఆయన ఆరోపించారు. ఈ సందర్భంగా జేసీ ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ.. "నాకు ఈ రోజు గన్‌మెన్లు లేరు. హోం మంత్రికి ఎన్నిసార్లు లెటర్లు రాసినా పట్టించుకోలేదు. మీరు నన్ను, ఎమ్మెల్యేను అవమానిస్తున్నారు. మాకు కూడా బాధలు ఉంటాయి. అనితమ్మా.. ఇది నా తప్పో, నీ తప్పో, పోలీసుల తప్పో తెలియదు కానీ, ఇది ఎమ్మెల్యేకు జరిగిన అవమానం" అని వ్యాఖ్యానించారు. గన్ లైసెన్సులు కూడా రెన్యూవల్ చేసుకోలేని దుస్థితిలో ఉన్నామని జేసీ ఆవేదన వ్యక్తం చేశారు. "నా పరిస్థితే ఇలా ఉంటే ఇక పార్టీ కార్యకర్తల పరిస్థితి ఏమిటి?" అని ఆయన ప్రభుత్వాన్ని సూటిగా ప్రశ్నించారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు పార్టీ కోసం ఎంతో కష్టపడ్డామని, ఇప్పుడు అధికారంలోకి వచ్చాక కనీసం తమ వినతులను కూడా పట్టించుకోకపోవడం బాధాకరమని అన్నారు.

# మేడారం జాతరపై కేంద్రం ఫోకస్..

- మొదటి పేజి తరువాయి

కేంద్ర పర్యాటక శాఖ ఆధ్వర్యంలో మేడారం చుట్టుపక్కల ఉన్న ములుగు, లక్నవరం, మేడారం, తాడ్వాయి, దామరవాయి, మల్లూరు, బొగత జలపాతం వంటి ప్రాంతాల్లో పర్యాటకాన్ని ప్రోత్సహించడం కోసం 'గిరిజన సర్క్యూట్ పేరిట' గతంలో రూ.80 కోట్లతో ఆయా ప్రాంతాల్లో పర్యాటకులకు అవసరమైన మౌలిక సదుపాయాలను కల్పించడమే కాకుండా పలు అభివృద్ధి పనులను కూడా చేపట్టింది. యునెస్కో గుర్తింపు లభించిన రామప్ప దేవాలయ అభివృద్ధి కోసం రూ.140 కోట్లు ఖర్చుచేస్తోంది. అమ్మవా ర్లకు బంగారం (బెల్లం) సమర్పించి మొక్కులు తీర్చుకోవడానికి రాష్ట్రం నలుమూలల నుంచి, చుట్టుపక్కల రాష్ట్రాల నుంచి వచ్చే భక్తుల సౌక ర్యార్థం జాతర జరిగే నాలుగు రోజుల పాటు, దక్షిణ మధ్య రైల్వే శాఖ 30 ప్రత్యేక రైళ్లను కూడా నడుపుతోంది.

# అమెరికా టారిఫ్‌లపై కనీసం నోరెత్తరు

- మొదటి పేజి తరువాయి

ఈ సందర్భంగా ఫ్యాక్టరీ యాజమానితో మాట్లాడాడు. వ్యాపారం ఎలా సాగుతుంది.. అమెరికా సుంకాలు ఏ మేర ప్రభావం చూపుతున్నాయని ఆరా తీశారు. ఈ సందర్భంగా ఫ్యాక్టరీ యాజమాని మాట్లాడుతూ.. వస్త్ర పరిశ్రమ శ్రమతో కూడుకున్నదని.. దేశంలో వ్యవసాయం తర్వాత రెండవ అత్యధిక మందికి ఉపాధి కల్పిస్తుందని అన్నారు. గతంలో అమెరికా నుంచి పెద్ద ఎత్తున ఆర్డర్లు ఉండేవని, 50 శాతం సుంకాల తర్వాత ఆర్డర్లు లేక వ్యాపారం డీలా పడిపోయిందని.. సుంకాలు ఇంకా పెరిగితే పరిశ్రమలు మూతపడిపోతాయని రాహుల్ గాంధీతో చెప్పాడు. ఈ మేరకు వస్త్ర పరిశ్రమను సందర్శించిన వీడియోను రాహుల్ గాంధీ శనివారం (జనవరి 23) సోషల్ మీడియాలో పోస్ట్ చేసి కేంద్ర ప్రభుత్వం, ప్రధాని మోడీని లక్ష్యంగా విమర్శలు గుప్పించారు.

"అమెరికా 50 శాతం సుంకాలు, యూరప్‌లో ధరలు తగ్గడం, బంగ్లాదేశ్, చైనా నుండి తీవ్రమైన పోటీ కారణంగా భారత వస్త్ర పరిశ్రమ.. వస్త్ర ఎగుమతిదారులు తీవ్రంగా దెబ్బ తింటున్నారు. ఇది ఉద్యోగాలపై ప్రత్యక్ష ప్రభావాన్ని చూపుతోంది. –పరిశ్రమలు మూతపడుతున్నాయి. మొత్తం వస్త్ర రంగంలో గందరగోళం ఉంది. భారత వ్యాపారాలు, భారతీయ కార్మికులకు ప్రాధాన్యతనిచ్చే అమెరికా వాణిజ్య ఒప్పందాన్ని భారతదేశం పొందడం అత్యవసరం" అని రాహుల్ పేర్కొన్నాడు. కేంద్రం సుంకాల సమస్యను పరిష్కరించకపోవడంతో వస్త్ర వ్యాపారులు తీవ్రంగా దెబ్బ తింటున్నారని.. 4.5 కోట్లకు పైగా ఉద్యోగాలు, లక్షలాది వ్యాపారాలు ప్రమాదంలో ఉన్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. అయినప్పటికీ కేంద్ర ప్రభుత్వం, ప్రధాని మోడీ అమెరికా సుంకాలపై నోరు మెదపడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రధాని మోడీ ఇకనైనా ఈ విషయంపై దృష్టి పెట్టాలని సూచించారు.

# జగన్ ఫొటోను తీసేయడం తప్ప కూటమి ప్రభుత్వం చేసిందేమీ లేదు

- మొదటి పేజి తరువాయి

సమగ్ర భూ సర్వేనే ఇప్పుడు చంద్రబాబు అనుసరిస్తున్నారని అన్నారు. తాడేపల్లిలో మీడియాతో మాట్లాడిన పేర్ని నాని.. జగన్ హయాంలో ఇచ్చిన పాస్‌బుక్‌లపై మంత్రి అనగాని పచ్చి అబద్ధాలు చెబుతున్నారని మండిపడ్డారు. కూటమి ప్రభుత్వం వచ్చాక సర్వే చేసి ఒక్క కొత్త పాస్‌బుక్ అయినా ఇచ్చిందా అని ప్రశ్నించారు. జగన్ హయాంలో ఇచ్చిన పాస్‌బుక్‌లను తీసుకుని, కేవలం అందులో ఉన్న జగన్ ఫొటోను తీసేయడమే తప్ప ప్రభుత్వం చేసిందేమీ లేదని ఎద్దేవా చేశారు. రెవెన్యూ మంత్రికి రెవెన్యూ వ్యవస్థపై కనీస అవగాహన ఉందా అని నిలదీశారు. 1995లో చంద్రబాబు ముఖ్యమంత్రి అయినప్పటి నుంచి రైతుల ఇబ్బందులపై ఎప్పుడైనా ఆలోచన చేశారా అని ప్రశ్నించారు. తక్కెళ్లపల్లిలో కూటమి ప్రభుత్వం ప్రారంభించిన సర్వే ఎందుకు ముందుకు సాగడం లేదని నిలదీశారు. జగన్ చేపట్టిన సమగ్ర భూ సర్వేలో ఎలాంటి లోపాలు లేవని, ఆ సర్వేనే ఇప్పుడు కూటమి ప్రభుత్వం ఫాలో అవుతోందని అన్నారు. జగన్ హయాంలో ఆరు వేల గ్రామాల్లో సమగ్ర భూ సర్వే పూర్తయిందని గుర్తు చేశారు. ఆ సర్వేకు ఉపయోగించిన పరికరాలే ఇప్పుడు చంద్రబాబు ప్రభుత్వం వినియోగిస్తోందని తెలిపారు. సర్వే ఆఫ్ ఇండియా, రెవెన్యూ శాఖ కలిసి ఏపీలో ఆధునిక సాంకేతికతతో భూ సమగ్ర సర్వే నిర్వహించిందన్నారు. డ్రోన్ ఫ్లై డేటా, ఓఆర్ఐ కాపీలు, శాటిలైట్ లింక్ వంటి అత్యాధునిక సాంకేతికతతో జగన్ ప్రభుత్వం చేపట్టిన భూ సర్వే ప్రపంచంలోనే అద్భుతమైనదని పేర్ని నాని స్పష్టం చేశారు.

పెన్ పవర్
ఉత్తరాంధ్ర
శ్రీకాకుళం । మన్యం । విజయనగరం । విశాఖపట్నం । అనకాపల్లి । అల్లూరి జిల్లా

# మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామి

**రెండు రోజుల విశాఖ పర్యటన**

**విశాఖ దక్షిణం, పెన్ పవర్, జనవరి 23:** రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా. డోలా శ్రీబాల వీరాంజనేయస్వామి జనవరి జనవరి 24, 25 తేదీల్లో రెండు రోజుల పాటు విశాఖప ట్నం పర్యటనకు రానున్నారు. ఈ పర్యటనలో ఆయన పలు ప్రభుత్వ, పార్టీ కార్యక్రమాల్లో పాల్గొననున్నారు. శనివారం ఉదయం గన్నవరం విమానాశ్రయం నుంచి విశాఖపట్నం చేరుకునే మంత్రి, నగరంలోని దస్పల్లా హోటల్‌లో బస చేయనున్నారు. అదే రోజు సాయంత్రం ఆర్‌కే బీచ్ వద్ద నిర్వహించనున్న ప్రతిష్టాత్మక విశాఖ ఉత్సవ్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని కార్యక్రమాన్ని ప్రారంభిస్తారు. ఆదివారం ఉదయం మంత్రి పార్టీ కార్యాలయంలో నిర్వహించే సమావేశాలు, కార్యక్రమాల్లో పాల్గొంటారు. అనంతరం మధ్యా హ్నం గన్నవరం మీదుగా ప్రకాశం జిల్లా తూరు పునాయుడు



పాలెం లోని తన నివాసానికి తిరిగి వెళ్లనున్నారు. మంత్రి పర్యటన నేపథ్యంలో విశాఖలో రాజకీయ, పరిపాలనా వర్గాల్లో ఆసక్తి నెలకొంది.

## రాష్ట్ర గిరిజన సహకార సంస్థ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ ఆధ్వర్యంలో లోకేష్ జన్మదిన వేడుకలు కేక్ కటింగ్, చీరల పంపిణీ, మెడికల్ క్యాంప్, అన్నదాన వితరణ





**పాడేరు, పెన్ పవర్, జనవరి 23:** అల్లూరి సీతారామరాజు జిల్లా, అరకు నియోజకవర్గం, హుకుంపేట మండలం, మత్యపురం పంచాయతి, ఉప్ప గ్రామంలో నారా లోకేష్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.

ఈ సందర్భంగా రాష్ట్ర గిరిజన సహకార సంస్థ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ ఆధ్వర్యంలో గ్రామస్థులతో కలిసి కేక్ కటింగ్ కార్యక్రమం నిర్వహించారు. మహిళలకు చీరల పంపిణీ, మెడికల్ క్యాంప్ నిర్వహణ, అంగన్వాడీ కేంద్రం ద్వారా సీమంతం కార్యక్రమం, గ్రామ ప్రజలకు అన్నదాన వితరణ చేపట్టారు.

లోకేష్ జన్మదినాన్ని కేవలం వేడుకగా కాకుండా ప్రజాసేవా పర్వంగా నిర్వహించడం విశేషంగా నిలిచింది. ప్రజల సంక్షేమమే లక్ష్యంగా సాగిన ఈ కార్యక్రమాలు గిరిజన ప్రాంత ప్రజల నుంచి విశేష ఆదరణ పొందాయి. ఈ సందర్భంగా ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు లోకేష్‌కు హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో బాకూరు సర్పంచ్ బాకూరు వెంకటరమణ రాజు, రాష్ట్ర ఎస్టీ సెల్ ఆర్గనైజేషన్ సెక్రటరీ సాగర సుబ్బారావు, దారెలా సర్పంచ్ పాంగి పాండురంగ స్వామి, అండీభ సర్పంచ్ తామర్ల సత్యనారాయణ, శోభకోట సర్పంచ్ పలాసి శశిభూషణం నాయుడు, బూర్జ సర్పంచ్ బొంజుబాబు, హుకుంపేట ఎంపీటీసీ కొమ్మ రమ, గిన్నెలకోట ఎంపీటీసీ గడుతురి నిర్మల, మండల పీఏసీఎస్ డైరెక్టర్ కోటేశ్వరావు పడాల్, గూడ మాజీ ఎంపీటీసీ కంబిడి రాంబాబు, అరకు పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి మండ్యాగురు స్వామి, పీసా మండల అధ్యక్షులు చప్పాలి శంకర్ రావు, ఉప్ప మాజీ సర్పంచ్ చందన పాత్రుడు, మాజీ ఎంపీటీసీ దేముడు, రాప వైస్ సర్పంచ్ గంజాయి మోహన్ రావు, ఉప్ప మాజీ సర్పంచ్ నర్సింగరావు, మాజీ సర్పంచ్ పెల్లమల రామలింగం, అనంతగిరి మండల ప్రధాన కార్యదర్శి నరేంద్ర, మాజీ ఎంపీటీసీ దూరియా నూకరాజు, అరకు పార్లమెంట్ ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి పెనుమాల నిర్మల, పెదబయలు మండల మహిళా ప్రధాన కార్యదర్శి కిముడు మహేశ్వరీ, అరకు పార్లమెంట్ తెలుగు యువత ప్రధాన కార్యదర్శి నెగెలా సుందర్ రావు, చిన్నలాబుడు మాజీ సర్పంచ్ వంతల పూర్ణ, కుమడ మాజీ సర్పంచ్ కూడ వెంకటరావు, మత్యపురం వార్డు మెంబర్ నూకాలమ్మ, బీజేపీ నాయకుడు గంజాయి గంగరాజు, జనసేన నాయకులు సురకత్తి రాంబాబు, రాంబాబు దొర, టీడీపీ యువ నాయకులు బిడ్డ లక్ష్మణ్, బిడ్డ దేముడు, చట్టు అప్పలరాజు, దణ్ణాయికి రమేష్, ఉబ్బటి అశోక్ కుమార్, సురకత్తి జాన్, కర్జా అచ్చిబాబు, త్రినాథ్, పండు, మురళి, ఉబ్బటి శివ సాగర్, జంపారంగి తిరుపతిరావు, కొమ్మ పృథ్వీరాజు, కొర్ర తాంగుల మహేష్, రాజు, బాకా సుబ్బారావు, బెసు, రాబరికి వంశీ, గంపరాయి మల్లేష్, రవికుమార్, అంటిపర్త రవీంద్ర, సోనారి కామేష్, హరిబారికి నర్సయ్య, బంటు శివ రామారావు తదితరులు పాల్గొన్నారు.

## వెలుగులరేడు వేడుకకు సిద్ధం : కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు.

**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్ జనవరి 23** : రాష్ట్రపండుగ హోదాలో జరుగుతున్న శ్రీకాకుళం జిల్లా అరసవల్లి రథ సప్తమి వేడుకలు తుది ఘట్టానికి చేరుకున్నాయి. ఈ నేపథ్యంలో ఆదివారం నాడు సూర్యజయంతిని పురస్కరించుకుని దర్శనానికి విచ్చేస్తున్న అశేష భక్తజనం.. ప్రశాంతంగా దర్శనం చేసుకుని వెళ్లాలని కేంద్ర పౌర విమానయాన శాఖామంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు కోరారు. రాష్ట్ర పండుగ హోదాలో జరుగుతున్న ఈ వేడుకకు అన్ని ఏర్పాట్లను గడచిన నెల రోజులుగా వివిధ స్థాయిలలో సమీక్ష చేసి.. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా నిర్వహిస్తున్నామని.. ఆఖరి రోజు దర్శనాల సమయంలో కూడా ప్రశాంతమైన దర్శనం జరిగేలా ఏర్పాట్లు చేసినట్లు స్పష్టం చేశారు. ఉచిత దర్శనంతో పాటు వివిధ కేటగిరీలలో దర్శన ఏర్పాట్లు చేశామని.. గతంలో మాదిరి కాకుండా టైం స్లాట్ విధానాన్ని ఈ ఏట అవలంభిస్తున్న నేపథ్యంలో.. భక్తులందరూ సమయపాలన పాటించి..



పోలీసులకు, అధికారులకు సహకరిస్తూ దర్శనం చేసుకోవాలని కోరారు. గడచిన కొద్ది రోజులుగా శ్రీకాకుళం నగరంలో జరిగిన విశేష సాంస్కృతిక, వినోద, క్రీడా కార్యక్రమాలు ఎంతగానో అలరించాయని అన్నారు. అరసవల్లి ఆదిత్యునికి అత్యంత ప్రీతిపాత్రమైన ఆదివారం రోజున ఈ వేడుక జరగనుండటంతో భక్తులు పెద్ద ఎత్తున వస్తారని అంచనా వేస్తున్నామని.. అందుకు తగ్గ ఏర్పాట్లతో సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు.

## గణతంత్ర వేడుకలను ఘనంగా నిర్వహించాలి

**జాయింట్ కలెక్టర్ తిరుమణి శ్రీపూజ**

**ప్రభుత్వ ప్రగతిని చాటేలా శకటాల ప్రదర్శనలు**

**అన్ని శాఖల సమన్వయంతో వేడుకలను విజయవంతం చేయాలి**

**పాడేరు , పెన్ పవర్,జనవరి 23:** జనవరి 26 గణతంత్ర దినోత్సవ వేడుకలను జిల్లా కేంద్రమైన పాడేరులో అత్యంత వైభవంగా, దేశభక్తి ఉట్టిపడేలా నిర్వహించాలని జిల్లా ఇన్చార్జ్ జాయింట్ కలెక్టర్, ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి తిరుమణి శ్రీపూజ అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఐటిడిఏ సమావేశ మందిరంలో వివిధ శాఖల అధికారులతో ఏర్పాటు చేసిన సమీక్షా సమావేశంలో ఆమె మాట్లాడారు. పాడేరులోని తలర్సింగ్ హైస్కూల్ గ్రౌండ్‌లో నిర్వహించే ఈ వేడుకల కోసం పరేడ్ గ్రౌండ్ సిద్ధం చేయడం, విజిటర్స్ గ్యాలరీ ఏర్పాటు, తాగునీరు, నిరంతర విద్యుత్ సరఫరాలో ఎటువంటి లోటుపాట్లు ఉండకూడదని స్పష్టం చేశారు. పోలీసు శాఖ ఆధ్వర్యంలో భద్రతా ఏర్పాట్లు కట్టుదిట్టం చేయాలని సూచించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, సాధించిన అభివృద్ధిని ప్రజలకు వివరించేలా వివిధ శాఖల ఆధ్వర్యంలో స్టాల్స్, శకటాలను ఆకర్షణీయంగా రూపొందించాలని ఆదేశించారు. విద్యార్థుల చేత నిర్వహించే సాంస్కృతిక కార్యక్రమాలు స్ఫూర్తిదాయకంగా ఉండాలని కోరారు. జాతీయ పండుగను విజయవంతం చేసేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో బాధ్యతాయుతంగా వ్యవహరించాలని జాయింట్ కలెక్టర్ పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో అసిస్టెంట్ కలెక్టర్ కె. సాహిత్, ఇన్చార్జి జిల్లా రెవెన్యూ అధికారి అంబేద్కర్, ఇన్చార్జి ఆర్డీఓ లోకేశ్వరరావు, అసిస్టెంట్ డైరెక్టర్ ఆర్.వి. రామారావు, ఎల్.డి.ఎం మతు నాయుడు, సచివాలయ నోడల్ అధికారి పి.ఎస్. కుమార్, వివిధ శాఖల జిల్లా అధికారులు, తహసీల్దార్లు పాల్గొన్నారు.



# పార్టీ కోసం శ్రమించే వారికే పదవులు

- రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధం కండి.
- ముంచంగిపుట్టు మండల వైసీపీ శ్రేణుల సమావేశంలో అరకు ఎమ్మెల్యే రేగం మత్స్యలింగం.
- ఉమ్మడి విశాఖ జిల్లా చైర్పర్సన్ జల్లిపల్లి సుభద్ర.
- పాడేరు మాజీ ఎమ్మెల్యే కే భాగ్యలక్ష్మి.






**ముంచంగిపుట్టు, పెన్ పవర్, జనవరి 23.** అల్లూరి సీతారామరాజు జిల్లా, అరకు నియోజకవర్గం, ముంచంగిపుట్టు మండల కేంద్ర పరిధిలో జడ్పీ చైర్ పర్సన్ కొత్త బంగ్లా వద్ద వైసీపీ ముంచంగిపుట్టు మండల పార్టీ అధ్యక్షుడు పాంగి పద్మారావు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఉమ్మడి విశాఖపట్నం జిల్లా పరిషత్ చైర్పర్సన్ జల్లిపల్లి సుభద్ర, వైసీపీ అరకు నియోజకవర్గ పార్టీ పరిశీలకులు ఏడువాక సత్యారావు, వైసీపీ ఎస్టి సెల్ మహిళా అధ్యక్షురాలు కొట్టగుల్లి భాగ్యలక్ష్మితో కలిసి అరకు ఎమ్మెల్యే రేగం మత్స్యలింగం పాల్గొన్నారు. ఈ సందర్భంగా అరకు ఎమ్మెల్యే రేగం మత్స్యలింగం మాట్లాడుతూ.. గ్రామ కమిటీలే కాకుండా పంచాయితీలో మహిళా కమిటీ విభాగం, రైతు కమిటీ విభాగం, సోషల్ మీడియా కమిటీ విభాగం, ఎస్టీ కమిటీ విభాగం, యువజన కమిటీ విభాగం, విద్యార్థి విభాగ కమిటీలను ఈ నెలాఖరులోగా నియమించాలని తెలిపారు. పంచాయతీ స్థాయిలో కమిటీలు ఏర్పాటు చేయాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని అన్నారు. ఆయా కమిటీల్లో ఉండే కమిటీ సభ్యులకు భీమా సౌకర్యం కల్పించడంతో పాటు వారికి ఐడి కార్డులను అందజేయడం జరుగుతుందని అన్నారు. పార్టీ కోసం పనిచేసిన కమిటీ సభ్యులను భవిష్యత్తులో తప్పనిసరిగా గుర్తింపు ఉంటుందని అన్నారు. వైసీపీ పార్టీ మచ్చలేని పార్టీ కాబట్టి, నాయకులు, కార్యకర్తలు కూడా మచ్చ లేకుండా ఉండాలన్నదే నా ఆలోచన అని అన్నారు. పార్టీ కోసం అహర్నిశలు శ్రమించే కార్యకర్తలకే పంచాయతీ కమిటీల్లో పార్టీ పదవులు ఇచ్చేలా చూడాలని మండల టీంకు దిశ నిర్దేశించారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధంగా ఉండాలని సూచించి, కుల గణన 2027లో జరిగే పరిస్థితులు ఉన్నాయని అన్నారు. కుల గణన జరిగితే గాని స్థానిక సంస్థల ఎన్నికలు జరిగే పరిస్థితులు లేవని అన్నారు. తదనంతరం ఉమ్మడి విశాఖ జిల్లా పరిషత్ చైర్ పర్సన్ జల్లిపల్లి సుభద్ర మాట్లాడుతూ.. పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేయుటకు కృషి చేస్తున్నమన్నారు. 2029లో అధికారంలోకి రావడం లక్ష్యంగా పనిచేస్తున్నామని తెలిపారు. రాబోయే ఎన్నికల్లో కూటమి ప్రభుత్వం చిత్తుచిత్తుగా ఓడిపోవడం ఖాయం అన్నారు. ఇప్పటి నుండే స్థానిక సంస్థల ఎన్నికలకు పంచాయతీలలో మహిళలు ఇద్దరిని, ఇద్దరు పురుష అభ్యర్థులను రెడీ చేసుకోవలసిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. ఆయా ఎన్నికల పరిస్థితులను బట్టి విజయ అవకాశాలను బట్టి అభ్యర్థులను పార్టీ నిర్ణయిస్తుందని అన్నారు. పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ, ఎంపీటీసీలు, సర్పంచులు, వార్డు సభ్యులు, రాష్ట్ర, జిల్లా, మండల గ్రామ పంచాయతీ నాయకులు, కార్యకర్తలు, వైసిపి సోషల్ మీడియా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రాంతాలు వేరైనా మనమంతా ఒక్కటే







**అంతర్ రాష్ట్ర యువ సమ్మేళనంలో ఎం ఎస్ ఎం ఈ చైర్మన్ టి శివ శంకరరావు**

**విశాఖ ఉత్తరం, పెన్ పవర్ జనవరి 23:** ప్రాంతాలు వేరైనా భారతదేశ పౌరులుగా మనమంతా ఒక్కటేనని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎం ఎస్ ఎం ఈ చైర్మన్ తమ్మిరెడ్డి శివ శంకరరావు అన్నారు. మేరా యువ భారత్ ఆధ్వర్యంలో విశాఖపట్నంలోని యూత్ హాస్టల్స్‌లో శుక్రవారం ప్రారంభమైన అంతర్ రాష్ట్ర యువ సమ్మేళనంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు.

ఈ సమ్మేళనంలో ఛత్తీస్గడ్ రాష్ట్రానికి చెందిన ఎనిమిది మంది యువతులు సహా మొత్తం 37 మంది యువత పాల్గొన్నారు. ఈ సందర్భంగా శివ శంకరరావు మాట్లాడుతూ, మినీ ఇండియాగా పేరుగాంచిన విశాఖపట్నం ఎన్నో అనుభూతులను అందిస్తుందన్నారు. ఇక్కడి సంస్కృతి, సంప్రదాయాలు, ఆహార అలవాట్లను తెలుసుకొని అనుభవించాల్సిందిగా యువతకు సూచించారు.

ప్రత్యేక అతిథిగా పాల్గొన్న ఏపీ విభిన్న ప్రతిభావంతుల శాఖ సహాయ సంచాలకులు కవిత మాట్లాడుతూ, కేంద్ర యువజన సర్వీసులు మరియు క్రీడల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో మేరా యువ భారత్ యువతకు ఉపయోగపడే కార్యక్రమాలను నిర్వహిస్తున్నదని తెలిపారు. ఈ పర్యటన సందర్భంగా మధురమైన తెలుగు భాషలోని పదాలను నేర్చుకోవాలని యువతకు సూచించారు.

మేరా యువ భారత్ డిప్యూటీ డైరెక్టర్ మరియు ఉమ్మడి విశాఖ జిల్లా యువ అధికారి జీ మహేశ్వరరావు ప్రారంభ ఉపన్యాసంలో యువ సమ్మేళనం లక్ష్యాలు మరియు కార్యక్రమాల వివరాలను వివరించారు. సీనియర్ జర్నలిస్టు నాగనబోయిన నాగేశ్వరరావు వ్యాఖ్యతగా వ్యవహరించారు.

ఈ కార్యక్రమంలో పురాతన వస్తువుల సేకరణకర్త మరియు ఉపాధ్యాయుడు కోరుపోలు గంగాధర రావు, రాజీవ్ గాంధీ జాతీయ అవార్డు గ్రహీత రూపాకుల రవికుమార్, మేరా యువ భారత్ పూర్వ ఉద్యోగి అల్లం రామ్ ప్రసాద్, సమాజహిత పత్రిక సంపాదకులు కె నరసింహం తదితరులు ప్రసంగించారు. అనంతరం యువ సమ్మేళనం గోడ పత్రికను అతిథులు ఆవిష్కరించారు.

మేరా యువ భారత్ ప్రతినిధులు కె శ్రీనివాసరావు, ప్రసన్న గోపాల్, వాలంటీర్లు జేమ్స్, ప్రసన్న కుమార్, జ్ఞానదీప్, రాజు తదితరులు కార్యక్రమ నిర్వహణలో సహాయ సహకారాలు అందజేశారు. అనంతరం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.

యువ సమ్మేళనంలో భాగంగా కోరుపోలు గంగాధర రావు ఏర్పాటు చేసిన పురాతన వస్తువుల ప్రదర్శన యువతను విశేషంగా ఆకర్షించింది. ఆ వస్తువుల విశిష్టతను ఆయన యువతకు వివరించారు. ఛత్తీస్గడ్ రాష్ట్రంలోని దుర్గ, దంతేరి, సూరజ్‌పూర్, సుర్గుజ, రాజ్ గర్, మహా సముందర్, బెంటర్ల, బాలోజ్, రాయపూర్ జిల్లాల నుంచి యువత ఈ సమ్మేళనంలో పాల్గొన్నారు.

01
ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో
క్లాసిఫైడ్ యాడ్స్
కేవలం
యాడ్ 100/-కే
' ఐదు రోజులకు '
'4 సెం.మీ 4 సెం.మీ'
'మరిన్ని వివరాలకు సంప్రదించండి '
93948 55244
షరతులు వర్తిస్తాయి

## విద్యారంగ బలోపేతమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

- యూనివర్సిటీల నిధులు, నియామకాలు, పనితీరుపై సమీక్ష
- పియూసీ చైర్మన్ కూన రవికుమార్





**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్ శ్రీకాకుళం, జనవరి 23:**శ్రీకాకుళం జిల్లా ఉన్నత విద్యారంగ అభివృద్ధి దిశగా కీలక అడుగులు పడుతున్నాయని ఆమదాలవలస నియోజకవర్గ శాసనసభ్యులు, రాష్ట్ర పియూసీ చైర్మన్ కూన రవికుమార్ అన్నారు. జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో పియూసీ కమిటీ సభ్యులతో కలిసి నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన పాల్గొన్నారు.

ఈ సమావేశంలో అంబేద్కర్ విశ్వవిద్యాలయం, జవహర్లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయం విజయనగరం, భారతీయ సమాచార సాంకేతిక సంస్థ శ్రీకాకుళం విశ్వవిద్యాలయాల అధికారులతో సమావేశమై ఆయా సంస్థలకు సంబంధించి నిధుల వినియోగం, విధులుబాధ్యతలు, బోధనా మరియు బోధనేతర సిబ్బంది నియామకాలు, ఆదాయవ్యయాలు, పరిపాలనా పనితీరు అంశాలపై విస్తృతంగా చర్చించారు.

ఈ సందర్భంగా కూన రవికుమార్ మాట్లాడుతూ, ప్రభుత్వం యూనివర్సిటీలకు కేటాయిస్తున్న నిధులు పూర్తిస్థాయిలో విద్యార్థుల ప్రయోజనాలకు ఉపయోగపడాలని స్పష్టం చేశారు. నిధుల వినియోగంలో ఎలాంటి నిర్లక్ష్యం లేకుండా పారదర్శకంగా వ్యవహరించాలని అధికారులను ఆదేశించారు.

నియామకాల విషయంలో స్పష్టమైన విధానాలను పాటించాలని, విద్యా ప్రమాణాలు మరింత మెరుగుపడేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య, పరిశోధన అవకాశాలు కల్పించడం, మౌలిక వసతుల అభివృద్ధి ప్రధాన లక్ష్యంగా యూనివర్సిటీలు పనిచేయాలని పేర్కొన్నారు. ప్రభుత్వ ఉద్దేశ్యాలకు అనుగుణంగా పనితీరును మెరుగుపరచాలని సూచించారు.

రాష్ట్ర ఉన్నత విద్యాభివృద్ధికి అవసరమైన అన్ని సహాయ సహకారాలు అందిస్తామని ఆయన భరోసా ఇచ్చారు.

ఈ సమావేశంలో పియూసీ సభ్యులు, పలాస శాసనసభ్యులు గౌతు శిరీషా, ఎచ్చెర్ల శాసనసభ్యులు నడుకూడి ఈశ్వరరావు, పి. గన్నవరం శాసనసభ్యులు గిడ్డి సత్యనారాయణ, జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్, యూనివర్సిటీ ఉన్నతాధికారులు, అసెంబ్లీ కమిటీ అధికారులు, ఉన్నత విద్యాశాఖ ప్రతినిధులు పాల్గొన్నారు.

## వసంత పంచమి సందర్భంగా సామూహిక అక్షరాభ్యాసాలు....

- తాండవ ప్రభుత్వ ఉన్నత పాఠశాల పూర్వపు విద్యార్థుల సహకారంతో నిర్వహణ.....



**నాతవరం, పెన్ పవర్ (జనవరి 23):** మండలంలో గల తాండవ ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో ఉన్న శ్రీ శ్రీ శ్రీ జ్ఞాన సరస్వతి దేవి సన్నిధిలో శుక్రవారం సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ పాఠశాలలో చదివిన పూర్వపు విద్యార్థులు సహకారంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. సుమారు 120 మంది బాలబాలికలకు సామూహిక అక్షరాభ్యాసాన్ని నిర్వహించారు. ప్రతి ఏడాదిలాగే ఈ ఏడాది కూడా వసంత పంచమి పురస్కరించుకొని ఈ కార్యక్రమాన్ని నిర్వహించమని పూర్వ విద్యార్థులు తెలిపారు.ఈ అక్షరాభ్యాస కార్యక్రమంలో పిల్లలకు ఉచితంగా పూజా సామాగ్రి తో పాటు పలక,బలపం ఉచితంగా అందజేశారు.అనంతరం పిల్లలతోపాటు తల్లిదండ్రులకు అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించారు.ఈ పాఠశాలలో చదువుకొని ఇటువంటి కార్యక్రమం చేయడం మాకు ఎంతో ఆనందం ఇచ్చిందని తెలియజేశారు.

# ప్రతిష్టాత్మకంగా విశాఖ ఉత్సవాలు





- ఏర్పాట్లపై సమీక్ష వేదికల వారీగా ఇన్‌ఛార్జ్ అధికారుల నియామకం
- అన్ని శాఖల సమన్వయంతో విజయవంతం చేయాలి: జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్

**బ్యూరో రిపోర్ట్ పెన్ పవర్ విశాఖపట్నం, జనవరి 23 :**జనవరి 24 నుంచి ఫిబ్రవరి 01వ తేదీ వరకు విశాఖపట్నంలో ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న విశాఖ ఉత్సవ్2026 కార్యక్రమాలు ప్రజలకు ఆకర్షణీయంగా, ఎలాంటి అవాంతరాలు లేకుండా సజావుగా సాగాలంటే అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ అధికారులను ఆదేశించారు.

శుక్రవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన సన్నాహక సమీక్షా సమావేశంలో ఉత్సవాల నిర్వహణ, భద్రత, ట్రాఫిక్, పార్కింగ్, పారిశుద్ధ్యం, తాగునీటి సరఫరా, విద్యుత్, అగ్నిమాపక, వైద్య సేవలపై సమగ్రంగా సమీక్షించారు. ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేయాలన్నారు.

ఆర్కే బీచ్ ప్రధాన వేదికగా నిర్వహించే కార్నివల్, సాంస్కృతిక కార్యక్రమాలు, డ్రోన్ షో, లైవ్ కాన్సర్ట్‌లు, స్థానిక కళాకారుల ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా ఉండాలని సూచించారు. ఏయూ కన్వెన్షన్ హాల్ నుంచి ప్రారంభమయ్యే కార్నివల్ ఊరేగింపును పకడ్బందీగా నిర్వహించాలని, వీఐపీ హాస్పిటాలిటీ, రిసెప్షన్, ప్రోటోకాల్ ఏర్పాట్లు ముందుగానే సిద్ధం చేయాలని తెలిపారు.

ఆర్కే బీచ్, గోకుల్ పార్క్, రుషికొండ, భీమిలి ప్రాంతాల్లో నిర్వహించే అడ్వెంచర్ స్పోర్ట్స్, హాట్ ఎయిర్ బెలూన్, వాటర్ స్పోర్ట్స్ కార్యక్రమాల్లో భద్రతా ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలని ఆదేశించారు. ఫుడ్ స్టాల్స్, కులినరీ పోటీలు, ఫుడ్ ఫన్ యాక్టివిటీస్, ఫ్యాషన్ షోలకు సంబంధించి అనుమతులు, రిజిస్ట్రేషన్ ప్రక్రియలో జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.

ట్రాఫిక్ మేనేజ్‌మెంట్, పార్కింగ్ ఏర్పాట్లు, మీడియా పాస్‌లు, కార్ పాస్‌లు, సూచిక బోర్డులు, సీసీటీవీ నిఘా వ్యవస్థలను సమర్థంగా అమలు చేయాలని సూచించారు.

పారిశుద్ధ్యం, మొబైల్ టాయిలెట్లు, వైద్య బృందాలు, అగ్నిమాపక ఏర్పాట్లు పూర్తిస్థాయిలో ఉండాలని, విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని అధికారులకు ఆదేశించారు.

ప్రధాన వేదికలు ఆర్కే బీచ్ మరియు నోవాటెల్ హోటల్ ఎదురుగా ఉన్న గోకుల్ పార్కులో ఉంటాయని కలెక్టర్ స్పష్టం చేశారు. ఎంజీఎం వేదికకు బదులుగా గోకుల్ పార్కులోనే కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు.

వేదికలకు ఇన్‌ఛార్జ్ అధికారుల నియామకం

విశాఖ ఉత్సవాలను విజయవంతంగా నిర్వహించేందుకు వివిధ వేదికలకు ఇన్‌ఛార్జ్ అధికారులను నియమిస్తూ జిల్లా కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు. ఆర్కే బీచ్ ప్రధాన వేదిక ఏర్పాట్ల బాధ్యతలను ఐసీడీఎస్ ప్రాజెక్ట్ డైరెక్టర్ కె.వి. రామలక్ష్మి, ఇతర ఏర్పాట్లను కేజీహెచ్ అడ్మినిస్ట్రేటర్ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రమణ, అతిథి సత్కార ఏర్పాట్లను జిల్లా సరఫరాల అధికారి భాస్కర్ పర్యవేక్షించనున్నారు.

గోకుల్ పార్కులో కార్యక్రమాల నిర్వహణ బాధ్యతలను డీఆర్‌డీఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ బి. లక్ష్మీపతి, సాగర్ నగర్ బీచ్ వద్ద జిల్లా ఉపాధి కల్పనా అధికారి డి. అరుణ, రుషికొండ బీచ్ వద్ద డిప్యూటీ డైరెక్టర్ (వ్యవసాయ మార్కెటింగ్) జి. శ్రీనివాస్ కిరణ్, భీమిలి బీచ్ వద్ద మత్స్యశాఖ జాయింట్ డైరెక్టర్ పి. లక్ష్మణరావు ఇన్‌ఛార్జ్‌లుగా వ్యవహరించనున్నారు.

ఏయూ ఇంజనీరింగ్ కళాశాలలో నిర్వహించే రంగోలి కార్యక్రమానికి దివ్యాంగుల సంక్షేమ శాఖ ఏడీ కవిత, సన్ స్కూల్‌లో జరిగే కులినరీ పోటీలకు ఎస్సీ కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఎం. సత్య పద్మ, స్వర్ణ భారతి వేదికగా జరిగే కిడ్స్ ఒలింపియాడ్‌కు జిల్లా క్రీడాభివృద్ధి అధికారి జూన్ గ్యాలియట్, సిటీ సెంట్రల్ పార్క్‌లో నిర్వహించే ఫ్లవర్ షోకు వీఎంఆర్‌డీఏ కార్యదర్శి మురళీ కృష్ణ బాధ్యతలు నిర్వహించనున్నారు.

విశాఖ ఉత్సవ్2026 సాంస్కృతిక కార్యక్రమాల సమన్వయ బాధ్యతలను స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ శేష శైలజ పర్యవేక్షించనున్నారు. ఉత్సవాల పర్యవేక్షణ కోసం విశ్వప్రియ ఫంక్షన్ హాల్ వద్ద టూరిజం, పోలీసు, జీవీఎంసీ, విద్యుత్, వైద్య శాఖల అధికారులతో ప్రత్యేక కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

ఈ సమావేశంలో జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్, జాయింట్ కలెక్టర్ గొబ్బిళ్ల విద్యాధరి, పోలీసు, టూరిజం, ఆర్అండ్‌బీ, విద్యుత్, అగ్నిమాపక, వైద్య శాఖల అధికారులు పాల్గొన్నారు.



# సిక్కోలు గడ్డపై క్రీడా పండగ





- ఘనంగా ప్రారంభమైన రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలు
- క్రీడాజ్యోతి వెలిగించిన కార్పొరేషన్ చైర్మన్ పి. శ్రీనివాసరెడ్డి

**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్,శ్రీకాకుళం, జనవరి 23:**సిక్కోలు గడ్డపై క్రీడా పండగను తలపించేలా రథసప్తమి రాష్ట్ర ఉత్సవాల్లో భాగంగా రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలు ఘనంగా ప్రారంభమయ్యాయి. నగరంలోని ఎన్టీఆర్ మున్సిపల్ మైదానంలో శుక్రవారం జరిగిన ఈ కార్యక్రమాన్ని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కనీస వేతన బోర్డు కార్పొరేషన్ చైర్మన్ పి. శ్రీనివాసరెడ్డి క్రీడాజ్యోతి వెలిగించి ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడాకారులు గెలుపోటములను సమానంగా స్వీకరిస్తూ క్రీడాస్ఫూర్తితో రాణించాలని పిలుపునిచ్చారు. రథసప్తమి వేడుకలను రాష్ట్ర ఉత్సవాలుగా నిర్వహించేందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రత్యేకంగా నిధులు కేటాయించడాన్ని అభినందించారు. రాష్ట్రం నలుమూలల నుంచి, నెల్లూరు నుంచి శ్రీకాకుళం వరకు 13 జిల్లాల జట్లు ఈ పోటీల్లో పాల్గొనడం జిల్లా గర్వకారణమని పేర్కొన్నారు.

రథసప్తమి ఉత్సవాల్లో భాగంగా రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలతో పాటు జిల్లాస్థాయి వెయిట్‌లిఫ్టింగ్, గ్రామీణ క్రీడా పోటీలు కూడా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. క్రీడల అభివృద్ధికి స్థానిక ఎమ్మెల్యే, జిల్లా కబడ్డీ సంఘం అధ్యక్షులు గొండు శంకర్ చూపుతున్న చొరవను ప్రత్యేకంగా ప్రశంసించారు.

జిల్లా గౌరవం పెంచే ఉత్సవాలు ఎమ్మెల్యే గొండు శంకర్

ఈ సందర్భంగా ఎమ్మెల్యే గొండు శంకర్ మాట్లాడుతూ రాష్ట్రస్థాయి పండుగగా సిక్కోలు రథసప్తమిని నిర్వహించడంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సహకారం ఎంతో కీలకమని అన్నారు. రాష్ట్రస్థాయి క్రీడా పోటీల నిర్వహణతో జిల్లా గౌరవం పెరగడంతో పాటు విద్యార్థుల్లో క్రీడల పట్ల ఆసక్తి మరింత పెరుగుతుందన్నారు. ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి క్రీడలు ఎంతో దోహదపడతాయని వివరించారు.

రథసప్తమి ఉత్సవాల నిర్వహణకు రాష్ట్ర మంత్రి అచ్చెన్నాయుడు, కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు విశేష కృషి చేశారని జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్ తెలిపారు. అసిస్టెంట్ కలెక్టర్ దొనక పృథ్వీరాజ్ మాట్లాడుతూ మానసిక వికాసానికి క్రీడలే ప్రధాన మార్గమని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో వంశధార ప్రాజెక్టు చైర్మన్ అరవల రవీంద్రబాబు, పీఏసీఎస్ చైర్మన్ కొండ వెంకట రామమూర్తి, మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ పైడిశెట్టి జయంతి, అందవరపు సంతోష్, క్రీడా సంఘాల ప్రతినిధులు కె.వి. ప్రభావతి, శ్రీనివాసరావు, ఎలమంచిలి శ్రీకాంత్, సుందర్ రావు, అర్జునరావు, ముసలినాయుడు మాస్టర్, క్రీడాకారులు, శిక్షకులు తదితరులు పాల్గొన్నారు.



## కమ్యూనిటీ పోలీసింగ్ విధానంలో భాగంగా ప్రోత్సాహక కార్యక్రమం.......

- జాతీయస్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన క్రీడాకారులకు స్పోర్ట్స్ కిట్స్, డ్రెస్సులతో సత్కారం...
- స్థానిక ఎస్సై వై తాగేశ్వరరావు...





**నాతవరం పెన్ పవర్ (జనవరి 23):** మండల కేంద్రమైన నాతవరంలో వసంత పంచమి సందర్భంగా శుక్రవారం నాతవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో కమ్యూనిటీ పోలీసింగ్ విధానంలో భాగంగా ప్రోత్సాహక కార్యక్రమం నిర్వహించడం జరిగిందని ఎస్సై తారకేశ్వర తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల విశాఖపట్నంలో నిర్వహించిన జాతీయ స్థాయి గ్రాప్లింగ్, రెజ్లింగ్ పోటీలలో ఉత్తమ ప్రతిభ చూపిన నాతవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన 16 మంది క్రీడాకారులను పోలీస్ శాఖ తరపున స్పోర్ట్స్ కిట్స్, డ్రెస్సులతో సత్కరించడం అయిందని అన్నారు.అలాగే అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన ముగ్గురు క్రీడాకారులకు షూస్, సాక్స్,బ్యాగలు లతో పాటు సర్టిఫికెట్లు భద్రపరుచుకుని ఫైల్ ను అందజేసి ప్రోత్సహించడం జరిగిందని అన్నారు.ఎన్.సి.సి మౌలిక శిక్షణను నేర్చుకోవాలని ఉత్సాహంతో గణతంత్ర దినోత్సవం సందర్భంగా నాతవరం హైస్కూల్లో ఎన్.సి.సి పెరేడ్ కోసం సాధన చేస్తున్న 21 మంది విద్యార్థిని, విద్యార్థులకు నాతవరం పోలీస్ స్టేషన్ సిబ్బంది స్వచ్ఛందంగా విరాళంగా సమకూర్చిన ఎన్.సి.సి కిట్లు, యూనిఫాంలు,క్యాప్ బ్యాడ్జీలు,అంకైట్స్, బెల్టులను అందజేయడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో నాతవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు కే.సత్యనారాయణ,స్కూల్ కమిటీ చైర్మన్ చిటికెల శ్రీను, వ్యాయామ ఉపాధ్యాయులు టి.అనురాధ,దేవుళ్ళు వలసయ్య తదితరులు పాల్గొన్నారు.

# వసంత పంచమి సందర్భంగా సామూహిక అక్షరభ్యాసాలు

**కొయ్యూరు, పెన్ పవర్ జనవరి 23 :**వసంత పంచమి సందర్భంగా మండల కేంద్రమైన కొయ్యూరు విజ్ఞాన భారతి ప్రాథమిక పాఠశాలలో సామూహిక అక్షర అభ్యాస కార్యక్రమం నిర్వహించారు. పాఠశాల కరస్పాండెంట్ మేడి బోయిన చక్కరావు (చిన్న) సతీమణి సత్యలక్ష్మి, సహ ప్రధాన చార్య అనంతలక్ష్మి, ప్రత్యేక హోమం, పూజా కార్యక్రమం నిర్వహించారు. అనంతరం 14 గ్రామాల నుంచి వచ్చిన 64 మంది చిన్నారులకు సామూహిక అక్షరాభ్యాసం పండితులు నాగ సాయి శర్మ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఉపాధ్యాయులు భాను, సత్యవేణి, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



# అధికారంలో "ఉన్న"... ప్రోటోకాల్ పాటించండి...!





- కూటమి నేతలకు వైసిపి ఎమ్మెల్యే చురక
- మళ్లీ వచ్చేది వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వమే!
- పార్టీలో కార్యకర్తలే సైనికులు
- కార్యకర్తలకు గుర్తించడమే జగనన్న లక్ష్యం
- పార్టీ అనుబంధ కమిటీలు త్వరిత గతిన పూర్తి చెయ్యాలి

**కొయ్యూరు, పెన్ పవర్ జనవరి 23 :** అధికారంలో ఉన్న సరే ప్రోటో కాల్ తప్పనిసరిగా పాటించాలని కూటమి నేతలకు వైసీపీ ఎమ్మెల్యే విశ్వేశ్వర రాజు చురక అందించారు. కొయ్యూరు మండల కేంద్రంలో జడ్పీ గెస్ట్ హౌస్ లో మండల నాయకులు నిర్వహించిన మండల స్థాయి సంస్థాగత కమిటీల నిర్మాణం సమావేశంలో శాసన సభ్యులు అల్లూరి జిల్లా అధ్యక్షులు మత్స్యరాస విశ్వేశ్వర రాజు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి ఉద్దేశించి ఎమ్మెల్యే మత్స్యరాస విశ్వేశ్వర రాజు మాట్లాడుతూ... వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ లో క్రియాశీలకులు కార్యకర్తలే బలం, ఆ కార్యకర్తలకు గుర్తింపు ఉండాలన్నదే జగనన్న ఒక లక్ష్యం అని, రాష్ట్రంలో ఈ కూటమి నాయకులు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలకు, సోషల్ మీడియా కార్యకర్తలు మీద లేనిపోని తప్పుడు కేసులు పెట్టి చంద్రబాబు నాయుడు కొడుకు లోకేష్ పెట్టుకున్న రెడ్ బుక్ రాజ్యాంగం అమలు చేసి అరాచకాలు ,రాక్షస పరిపాలన కొనసాగిస్తు ఇబ్బందులు పెడుతున్నారు అన్నారు. అందుకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రతి కార్యకర్తకు అండగా ఉండాలన్న సంకల్పంతో ఒక మంచి నిర్ణయంతో కార్యకర్తలకు పార్టీ గుర్తింపు ఉండేలా పార్టీ సభ్యత్వం పొందిన వారికి ఎల్లప్పుడూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అండగా ఉండేలా ఈ కార్యక్రమం చేపట్టారు, కార్యకర్తలకు గుర్తించినందుకు జగన్మోహన్ రెడ్డి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. పంచాయితీ గ్రామ స్థాయిలో కమిటీలు త్వరిగతి పూర్తి చేసుకుని గ్రామాల్లో విస్తృతస్థాయిలో పార్టీని మరింత బలోపేతం చేసి మళ్లీ జగన్మోహన్ రెడ్డి ని ముఖ్యమంత్రిగా చేసుకోవడానికి ప్రతి ఒక్కరూ కష్టపడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బడుగు రమేష్,మండల పార్టీ అధ్యక్షుడు బిడిజన అప్పారావు,వైస్ ఎంపీపీ అంబటి నూకాలమ్మ,రాష్ట్ర యువజన విభాగం జాయింట్ సెక్రటరీ అచ్యుత్, రాష్ట్ర మహిళా విభాగం జాయింట్ సెక్రటరీ జైతిరాజులమ్మ,రాష్ట్ర ఆర్టీఐ విభాగం జాయింట్ సెక్రటరీ నీలపు సూరిబాబు,జిల్లా సంయుక్త కార్యదర్శి సుమర్ల సూరిబాబు,సర్పంచ్ ఫోరం అధ్యక్షులు ముసిలినాయుడు,మాజీమండలపార్టీఅధ్యక్షుడు జల్లి బాబులు, వివిధ అనుబంధ విభాగాల నాయకులు, వివిధ పంచాయతీల సర్పంచులు, ఎంపీటీసీలు, సీనియర్ నాయకులు కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

02
ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో
శుభాకాంక్షలు యాడ్స్
కేవలం
యాడ్ 300/-
'పోస్టుకార్డు సైజు '
'పో. 12 సెం.మీ, వె.16 సెం.మీ'
'మరిన్ని వివరాలకు సంప్రదించండి '
93948 55244
షరతులు వర్తిస్తాయి

## యువతకు స్ఫూర్తినిచ్చే నాయకుడు నారా లోకేష్!

- టీ.ఎన్.ఎస్.ఎఫ్ ఆధ్వర్యంలో లోకేష్ పుట్టినరోజు వేడుకలు



**గూడెం కొత్త వీధి,పెన్ పవర్, జనవరి 23:** అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్త వీధిలో టీడీపీ అనుబంధ విద్యార్థి సంఘం టీ.ఎన్.ఎస్.ఎఫ్ ఆధ్వర్యంలో యువనేత, టీడీపీ జాతీయ కార్యదర్శి, ఐటీ మరియు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని జిల్లా టీ.ఎన్.ఎస్.ఎఫ్ కార్యదర్శి ముక్కలి కళ్యాణి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, తాతకు తగ్గ మనవడిగా, తండ్రికి తగ్గ తనయుడిగా అనేక అవరోధాలను అధిగమిస్తూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజల భవిష్యత్తు కోసం నిరంతరం కృషి చేస్తున్న నాయకుడు నారా లోకేష్ అని అన్నారు. ప్రజల మనసులను గెలుచుకుంటూ పసుపు జెండాను గౌరవంగా మోస్తూ యువతకు ఆదర్శంగా నిలుస్తున్న ఏకైక యువనేతగా ఆయన గుర్తింపు పొందారని తెలిపారు. ఈ సందర్భంగా నారా లోకేష్ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించి, కేక్ కట్ చేశారు. అలాగే జీకే వీధి టీ.ఎన్.ఎస్.ఎఫ్ తరపున 50 మంది టీ.ఎన్.ఎస్.ఎఫ్ సభ్యులకు నారా లోకేష్ చిత్రపటాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్టీ సెల్ కార్యదర్శి కొర్ర బలరాం, జీకే వీధి మండల టీ.ఎన్.ఎస్.ఎఫ్ అధ్యక్షుడు గుంట బుజ్జి బాబు, బీజేపీ నేత లకే ప్రసాద్, మాజీ జిల్లా టీడీపీ కార్యదర్శి ముక్కలి మహేష్ పాటు టీ.ఎన్.ఎస్.ఎఫ్ సభ్యులు గెమ్మెలి శివ, గెమ్మెలి సుందర్రావు, వంతల అప్పారావు, ముక్కలి రాములమ్మ,వంతల ఆనంద్, గెమ్మెలి రాంబాబు, కొర్ర గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## నిశ్శబ్దమైన మన్యం ప్రజా గాయకుడి ఘర్జన తండ్రి మరణమే కారణమా?



**అన్యాయంపై ఉరుముల స్వరం మౌనమా? దుడ్డు లక్ష్మయ్య వెనుక కథ**

**పాడేరు,పెన్ పవర్,జనవరి 23 :** ఘర్జించే స్వరం ఒక్కసారిగా నిశ్శబ్దమైందా?అన్యాయంపై ఉరుముల్లా ప్రశ్నించే గొంతు ఎందుకు మౌనమైంది?ఈ ప్రశ్నలు ప్రస్తుతం మన్యం ప్రాంత ప్రజల్లో చర్చనీయాంశంగా మారాయి. స్వార్థానికి దూరంగా, డబ్బుకు తన స్వరాన్ని అమ్ముకోకుండా, కేవలం ప్రజల కష్టాలను తన పెట్టుబడిగా మార్చుకున్న మన్యం ప్రజా గాయకుడు డాక్టర్ దుడ్డు లక్ష్మయ్య గత కొంతకాలంగా ప్రజా జీవితం నుంచి దూరంగా ఉంటున్నారు. ఆయన కలం నుంచి జాలువారిన ప్రతి అక్షరం, ఆయన స్వరం నుంచి వెలువడిన ప్రతి పాట మన్యం ప్రజల బాధలకు నిలువెత్తు సాక్ష్యంగా నిలిచాయి. ఎదుటివాడు ఎంతటి వాడైనా అన్యాయం కనిపిస్తే ధైర్యంగా ప్రశ్నించే వ్యక్తిత్వం ఆయనది. వివిధ రాజకీయ పార్టీల నుంచి వచ్చిన అవకాశాలను సైతం సున్నితంగా తిరస్కరించి, ప్రజల పక్షాన ఒంటరి పోరాటం కొనసాగించిన వ్యక్తిగా ఆయనకు ప్రత్యేక గుర్తింపు ఉంది. సరిగ్గా ఐదేళ్ల క్రితం గిరిజన గ్రామాల ఐక్యత కోసం చేపట్టిన గ్రామ చైతన్య పాదయాత్ర ఆయన జీవితానికి కీలక మలుపు. ఆ పాదయాత్రలో ప్రత్యక్షంగా చూసిన మన్యం ప్రజల కష్టాలు ఆయనను గాయకుడిగా మార్చాయి. అప్పటి నుంచి ప్రతీ సమస్యను పాటగా మలిచి, కొన్ని లక్షల రూపాయలు సొంత ఖర్చుతో వెచ్చించి ప్రజల్లోకి తీసుకెళ్లారు. దీంతో ఆయనకు "మన్యం ప్రజా గాయకుడు" అనే పేరొచ్చింది. గాయకుడి పాట అంటే తప్పకుండా ఒక మంచి సందేశం ఉంటుందనే నమ్మకం ప్రజల్లో ఏర్పడింది. కొన్ని సందర్భాల్లో పాటను రికార్డు చేయడానికి ఆర్థిక స్థోమత లేకపోయినా, వాయిస్ మెసేజ్ రూపంలోనే సమస్యలను వివరించడం ఆయన ప్రత్యేకతగా నిలిచింది. ఈ నిస్వార్థ ప్రజా సేవకు గుర్తింపుగా ఆయన డాక్టరేట్ కూడా పొందారు. అయితే గత కొంతకాలంగా ఆయన మౌనానికి కారణం వ్యక్తిగత జీవితంలో ఎదురైన విషాద సంఘటనలేనని తెలుస్తోంది. తండ్రి అనారోగ్యం, ఆపై ఆరోగ్యం విషమించడం, ఈ క్రమంలో గాయకుడికి గుండెపోటు రావడం, కోలుకున్న అనంతరం తండ్రి మరణంం ఈ వరుస ఘటనలు ఆయనను తీవ్ర మానసిక ఒత్తిడికి గురిచేశాయి. తండ్రి జ్ఞాపకాలు ఎప్పటికీ తనతోనే ఉండాలన్న సంకల్పంతో, ఆయన తన పేరును మార్చుకొని డాక్టర్ దుడ్డు లక్ష్మయ్యగా ప్రజల ముందుకు రావడం విశేషం. తండ్రి జీవించి ఉన్నంతకాలం కుటుంబ బాధ్యతలు ఆయనే చూసేవారని, ఇప్పుడు ఆ బాధ్యతలన్నీ గాయకుడి భుజాలపై పడినట్లు సన్నిహితులు చెబుతున్నారు. ఈ పరిస్థితుల్లో మళ్లీ ప్రజల కోసం గళమెత్తే పూర్వపు మన్యం ప్రజా గాయకుడిని చూడగలమా? అన్న ప్రశ్న పలువురిలో వ్యక్తమవుతోంది. ఏది ఏమైనా, ఆయన మనసు కుదుటపడి, మళ్లీ ప్రజల గుండెల్లో ఘర్జించే స్వరంగా మారాలని మన్యం ప్రజలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

## పెంట గ్రామంలో రైతులకు 1బి పత్రాల పంపిణీ తాసిల్దార్ కె. ఆనందరావు



**పద్మనాభం,పెన్ పవర్, జనవరి 23 :** పద్మనాభం మండలం పెంట గ్రామంలో రైతులకు సంబంధించిన భూ సమస్యల పరిష్కారానికి మండల తాసిల్దార్ కె. ఆనందరావు ఆధ్వ ర్యం లో విస్తృత స్థాయిలో పరిశీలన కార్యక్రమం నిర్వహిస్తున్నారు. వీఏకేఐసి వన్‌బి ప్రక్రి యలో భాగంగా రైతుల ఆధార్, ఫోటో, సర్వే నంబర్లు సరిగా ఉన్నాయా లేదా అన్నది క్షేత్ర స్థాయిలో తనిఖీ చేసి, లోపాలు ఉంటే వెంటనే సరిచేసి అర్హులైన రైతులకు 1బి పత్రాలను అందజేస్తున్నారు. ఈ సందర్భంగా తాసిల్దార్ కె. ఆనందరావు మాట్లాడుతూ, అర్హులైన ప్రతి రైతుకు న్యాయం జరిగేలా అధికారులు బా ధ్యతతో పనిచేయాలని సూచించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పారదర్శకం గా ప్రక్రియను పూర్తి చేయాలని అధికారులకు పలు సూచనలు చేశారు.

ఈ కార్యక్రమంలో మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ డి. శ్యామల, వీఆర్వో సామ్యూల్‌తో పాటు ఇతర వీఆర్వోలు, సర్వే సిబ్బంది పాల్గొంటున్నా రు. రెండు నుండి మూడు టీంలుగా విభజించి గత రెండు రోజులుగా క్షేత్రస్థాయిలో పరిశీలనలు చేపడుతున్నారు.రైతులు ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకొని తమ భూ రికార్డులను సరిచేసుకోవాలని అధికారులు సూచించారు.

## జాతీయ హరిత ట్రిబ్యునల్ మార్గదర్శకాలు ఖచ్చితంగా అమలు చేయాలి

జిల్లా కలెక్టరు విజయ కృష్ణన్ ఆదేశం






**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్ అనకాపల్లి, జనవరి 23:** జాతీయ హరిత ట్రిబ్యునల్ (ఎన్‌జీటీ) మార్గదర్శకాలను కచ్చితంగా పాటిస్తూ పర్యావరణ పరిరక్షణకు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టరు విజయ కృష్ణన్ మునిసిపల్ శాఖ అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టరు అధ్యక్షతన నిర్వహించిన జాతీయ హరిత ట్రిబ్యునల్ జిల్లా స్థాయి కమిటీ తొలి సమావేశంలో ఆయన మాట్లాడారు.

ఈ సందర్భంగా కలెక్టరు మాట్లాడుతూడ నగరాలు, పట్టణాలలో చెత్త సేకరణ, శుద్ధి ప్రక్రియలను ఎన్‌జీటీ మార్గదర్శకాల ప్రకారం పక్కాగా అమలు చేయాలని సూచించారు. మురుగు కాలువల నుంచి వచ్చే నీరు మంచినీటి వనరుల్లో కలవకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, ఇందుకోసం సమర్థవంతమైన వ్యవస్థను ఏర్పాటు చేయాలని తెలిపారు.

భూగర్భ జలాలు కలుషితం కాకుండా మురుగునీటి శుద్ధి కేంద్రాల నిర్మాణం అత్యవసరమని పేర్కొన్న కలెక్టరు, ఇప్పటికే చేపట్టిన పనులను వేగవంతంగా పూర్తిచేయాలని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. పర్యావరణ పరిరక్షణలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

ఈ సమావేశంలో జోనల్ కమిషనరు కె. చక్రవర్తి, నర్సీపట్నం మునిసిపల్ కమిషనరు జె. సురేంద్ర, యలమంచిలి మునిసిపల్ కమిషనరు బిజే ఎస్ పిరాజు, కాలుష్య నియంత్రణ మండలి (పీసీబీ) ఇంజనీరింగ్ శాఖ అధికారి తదితరులు పాల్గొన్నారు.

# డౌనూరు లో లోకేష్ జన్మదిన వేడుకలు

**కొయ్యూరు, పెన్ పవర్ జనవరి 23 :** మండలంలోని డౌనూరు లో రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ నాయకులు కేక్ కట్ చేశారు. సాంకేతికతో యువత భవిష్యత్తును విజ్ఞానంతో విద్యార్థుల బాటలను తీర్చిదిద్దుతున్న మీ అంకితభావం అభినందనీయమని పలువురు వక్తలు కొనియాడారు. లోకేష్ బాబు మరిన్ని విజయాలు అందుకోవాలని సంపూర్ణ ఆరోగ్యంతో నిండు నూరేళ్లు వర్ధిల్లాలని ఆకాంక్షించారు అలాగే మరెన్నో పుట్టినరోజు వేడుకలు జరుపుకోవాలని వారన్నారు. ఈ కార్యక్రమంలో కొయ్యూరు మండల మహిళా అధ్యక్షురాలు బోనంగి సత్యవతి, చింతపల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్ తోకల దేవి, యువ నాయకులు సురేష్ పట్నాయక్, ఆదిలక్ష్మి, భద్రమ్మ, శ్రీను, రాజులమ్మ,



జోగారావు గ్రామ ప్రజలు తదితరులు కలిసి లోకేష్ జన్మదిన వేడుకలను ఘనంగా జరుపుకున్నారు.

## 87వ వార్డ్ లో ఘనంగా మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలు





**-ముఖ్య అతిథి టీడీపీ రాష్ట్ర కార్యదర్శి బోండా జగన్నాథం**

**కూర్మన్నపాలెం :పెన్ పవర్ ,జనవరి 23** పారిశ్రామిక ప్రాంతం గాజువాక నియోజకవర్గం 87వ వార్డు పరిధి వార్డ్ తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ బాబు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా టిడిపి రాష్ట్ర కార్యదర్శి ,స్థానిక వార్డు కార్పొరేటర్ బోండా జగన్నాథం పాల్గొని ముందుగా పార్టీ కార్యాలయం నందు ఏర్పాటుచేసిన కేక్ కటింగ్ కార్యక్రమంలో పాల్గొని అనంతరం వడ్లపూడి లో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు పండ్లు, రొట్లు పంపిణీ కార్యక్రమం చేయడం జరిగింది. అనంతరం ముఖ్య అతిథులు మాట్లాడుతూ విమర్శించిన నోళ్ళన్ని ఆశ్చర్యంతో నోరు తెరిచి చూసే విధంగా తనని తాను మలుచుకున్న యువనాయకుడు, యువతకు అసలైన రోల్ మోడల్ గా తయారు అయ్యారని,ప్రజల సంక్షేమమే లక్ష్యంగా,పార్టీని మరింత బలోపేతం చేస్తున్న లోకేష్ బాబు ఉన్నత శిఖరాలను అధిరోహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సెక్రెటరీ బొట్టా ప్రకాష్,రాజన్ రాజు,ప్రగడ దానయ్య, పావాడా వెంకటరమణమూర్తి, ద్రోణద్రి అప్పలనాయుడు,కణితి ఈశ్వరరావు, ఆనంద్ కుమార్,పి. పెంటయ్య, కడుపుట్ల శ్రీను,వై. భాస్కర్రావు,బొడ్డా సన్యాసి,భాగ్య లక్ష్మి,కోరుకొండ కళ్యాణ్ చెక్రవర్తి, దాలయ్య,సుందర్ సునీల్, కనకసత్యం,పోతల కృష్ణ,ఆదినారాయణ,సూరిబాబు తదితరులు పాల్గొన్నరు.

## విశాఖ దక్షిణ నియోజకవర్గం 31వ వార్డు నారా లోకేష్ జన్మదిన వేడుకలు





**విశాఖ పెన్ పవర్ జనవరి 23:** తెలుగుదేశం పార్టీ యువనాయకులు, యువగళం పాదయాత్ర ద్వారా పార్టీ శ్రేణులకు అండగా నిలుస్తూ, ఆంధ్రప్రదేశ్ ప్రజలకు ముఖ్యంగా యువతకు భవిష్యత్తుపై విశ్వాసాన్ని కలిగిస్తున్న విద్య మరియు సమాచార సాంకేతిక శాఖల మంత్రివర్యులు, మన ప్రియతమ నాయకులు నారా లోకేష్ అన్న 43వ జన్మదినం సందర్భంగాడ

వార్డు అధ్యక్షులు బత్తిన నవీన్ కుమార్ ఆధ్వర్యంలో, స్థానిక ప్రేమసమాజంలో జన్మదిన వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా అన్నదాన పెద్దలు, మహిళలకు చీరల పంపిణీ పండ్ల పంపిణీచిన్నారులకు పుస్తకాలు, కలాలు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలోవార్డు సమూహ బాధ్యులు వానపల్లి గాయత్రి ఫణి కుమారి,ఉప సమూహ బాధ్యులు పల్లా నాగేష్, ఉపాధ్యక్షులు అర్జీ శంకర్రావు, కళ్యాణ్, అర్జీ రాజేష్, మరియుకె. సాయిలక్ష్మి, కె. శంకర్, వి. లావణ్య, చి. కృష్ణ, జి. హేమలత, బి. లక్ష్మి, ఎస్కే. యాసీన్, ఈశ్వరరావు, వెంకటరావు, డి. ఆదిలక్ష్మి, దేవి, కనకరాజు, అప్పలరాజు, తరుణ్, వెంకటేష్ బాబుతో పాటు పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎస్ఈ గోవిందరావు మృతి ప్రభుత్వ హత్యే





- స్వతంత్ర దర్యాప్తు జరిపించాలి
- ఉద్యోగుల రక్షణకు ప్రత్యేక చట్టం తీసుకురావాలి
- వైయస్ఆర్‌సీపీ జిల్లా అధ్యక్షుడు కె.కె. రాజు డిమాండ్

**విశాఖ దక్షిణం, పెన్ పవర్, జనవరి 23 :**జీవీఎంసీ మెకానికల్ సెక్షన్ ఎస్ఈ గోవిందరావు మృతి ప్రభుత్వ హత్యేనని, ఈ ఘటనపై ఉన్న త స్థాయి స్వతంత్ర దర్యాప్తు సంస్థతో విచారణ జరిపించాలని విశాఖ జిల్లా వైయస్ఆర్‌సీపీ అధ్యక్షుడు కె.కె. రాజు డిమాండ్ చేశారు. కూట మి నాయకుల వేధింపులు, ఒత్తిడులే గోవింద రావు గుండెపోటుతో మృతి చెందడానికి కారణ మని ఆయన తీవ్రంగా ఆరోపించారు. విశాఖ నగరంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో గోవిందరా వు మృతదేహం వద్ద పార్టీ నాయకులతో కలిసి నివాళులు అర్పించిన అనంతరం మీడియాతో మాట్లాడిన కె.కె. రాజు, నిజాయితీ గల అధికా రిని రివ్యూ పేరుతో అందరి ముందూ అవమా నాలకు గురిచేయడమే ఈ విషాదానికి దారి తీసిందన్నారు.

కాంట్రాక్టు విషయంలో ఒత్తిళ్లు అధికార మదంతో వేధింపులు

డంపింగ్ యార్డ్‌లో చెత్త తరలింపుకు సంబం ధించి పాత కాంట్రాక్టర్‌ను తొలగించి కొత్త వారికి బాధ్యతలు అప్పగించిన విషయంపై వివరణ ఇస్తున్నప్పటికీ, ఎస్ఈ గోవిందరావు మాట విన కుండా టీడీపీ నాయకుడు కొమ్మారెడ్డి పట్టాభి అధికార మదంతో నోరేసుకుని దూషించారని కెకె రాజు తెలిపారు. సమాధానం చెబుతున్నా వినకుండా అవమానకరంగా ప్రవర్తించడంతో తీవ్ర మానసిక ఒత్తిడికి గురైన గోవిందరావు అక్కడికక్కడే గుండెపోటుకు లోనయ్యారని చెప్పారు.

అంబులెన్స్ ఏర్పాటు చేయడంలో విఫలం మానవత్వం ఎక్కడ?

గోవిందరావు గుండెపోటుతో కుప్పకూలిన సమయంలో నాయకులు అక్కడే ఉన్నప్పటికీ, ఆయన కుమార్తె వచ్చే వరకు అంబులెన్స్ కూడా ఏర్పాటు చేయలేకపోయారని కెకె రాజు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆసుపత్రిలో గోవిందరావుకు సీపీఆర్ జరుగుతుండగానే పట్టాభి, ఎమ్మెల్యే పల్లా శ్రీనివాస్ నవ్వులాటలతో పలకరింపులు చేసుకుంటూ వ్యవహరించారని విమర్శించారు. ఒక సీనియర్ ఉద్యోగి మృతి చెందితే ఇలాంటి నిర్లక్ష్య ప్రవర్తన ఎలా సాధ్యమని ప్రశ్నించారు.

రివ్యూ నిర్వహించే అధికారం లేదు జీవీఎంసీ కమిషనర్, మేయర్ లేకుండా జోనల్ కార్యాలయంలో రివ్యూ నిర్వహించే అధికారం పట్టాభికి ఎక్కడిదని కెకె రాజు నిలదీ శారు. విజయవాడ నుంచి వచ్చి విశాఖపై పెత్తనం చేయాలనే ధోరణి అని స్పష్టం చేశారు.

ఉద్యోగుల రక్షణకు ప్రత్యేక చట్టం అవసరం

కూటమి నాయకుల అధికార అహంకారానికి గోవిందరావు మృతి ప్రత్యక్ష ఉదాహరణ అని కెకె రాజు అన్నారు. ప్రభుత్వ ఉద్యోగులు ప్రజల కు సేవ చేయాల్సిందే కానీ, అధికార పార్టీ నా యకులకు ఊడిగం చేయడానికి కాదని హితవు పలికారు. అధికారులను వేధించే నాయకులపై కఠిన చర్యలు తీసుకునేలా ఉద్యోగుల రక్షణకు ప్రత్యేక చట్టం తీసుకురావాలని డిమాండ్ చేశారు.

కేసులు నమోదు చేయాలి కుటుంబానికి అండ ఈ ఘటనకు బాధ్యులైన కార్పొరేటర్ గంధం శ్రీనివాస్, ఎమ్మెల్యే పల్లా శ్రీనివాస్, కొమ్మారెడ్డి పట్టాభిపై కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవా లని కెకె రాజు డిమాండ్ చేశారు. గోవిందరావు కుటుంబానికి వైయస్ఆర్‌సీపీ పూర్తిగా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో పార్టీ సమన్వయకర్తలు మళ్ళ విజయ ప్రసాద్, మొల్లి అప్పారావు, తిప్పల శ్రీనివాస్ దేవన్ రెడ్డి, మాజీ మేయర్ గొల్ల గాని హరి వెంకట కుమారి, డిప్యూటీ మేయర్ కట్టు మూరు సతీష్, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి పల్లా దుర్గతో పాటు పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మంత్రి లోకేష్ జన్మదినం సందర్భంగా భీమిలిలో భారీ అన్నదానం





**భీమిలి, పెన్ పవర్, జనవరి 23 :**ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ జన్మదినాన్ని పురస్కరించుకుని భీమిలి నియోజకవర్గంలో టీడీపీ శ్రేణులు ఘనంగా సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు, యువ నాయకుడు గంటా రవితేజ ఆదేశాల మేరకు శుక్రవారం భీమిలి, తగరపువలస, మారికవలస, వాంబే కాలనీలలోని అన్న క్యాంటీన్లలో భారీగా ఉచిత అన్నదానం చేపట్టారు. ప్రతి అన్న క్యాంటీన్‌లో సుమారు వెయ్యి మందికి ఉదయం అల్పాహారం, మధ్యాహ్నం మరియు రాత్రి భోజనాలను ఉచితంగా అందజేశారు. అలాగే ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులకు బ్రెడ్, పండ్లు పంపిణీ చేశారు. ప్రభుత్వ పాఠశా లల్లో విద్యార్థులకు పెన్నులు, పుస్తకాలు అందజే సి విద్యాపరమైన ప్రోత్సాహాన్ని అందించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, రాష్ట్ర యువతకు విస్తృత ఉద్యోగావకాశాలు కల్పించాలనే లక్ష్యంతో ప్రపంచ స్థాయి ఐటీ కంపెనీలను విశాఖపట్నానికి తీసుకువస్తున్న మంత్రి నారా లోకేష్ కృషి ప్రశంసనీయమని అన్నారు. విద్యా వ్యవస్థలో ఆయన చేపట్టిన సంస్కరణలు దేశానికి ఆదర్శంగా నిలుస్తున్నా యని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జడ్పీ టీసీ గాడు వెంకటప్పడు, టీడీపీ నాయకులు చిక్కాల విజయ్ బాబు, గంటా నూకరాజు, సరగడ అప్పారావు, తాట్రాజు అప్పారావు, పిల్లా వెంకట్రావు, కె. అచ్యుతరావు, బైపిల్లి శ్రీరామూర్తి, గొలగాని నరేంద్ర, పాండ్రంగి అప్పలరాజు, నాగోతి సూర్య ప్రకాష్, తమ్మిన సూరిబాబు, కొప్పల రమేష్, దండి వెంకటేష్, గరే సదానంద, బలిరెడ్డి మల్లికార్జునరావు, నాగోతి సత్యనారాయణ, బోని ప్రసాద్, ఎం. సాయి జ్ఞానేశ్వర్, జీరు సత్యనారాయణ, నమ్మి రమణ, కె. రాజు, బాబి, కాకర సురేష్ కుమార్, కనకాల హేమంత్ తదితరులు పాల్గొన్నారు.

## యువనేత లోకేష్ జన్మదినం పురస్కరించుకుని పలు సేవా కార్యక్రమాలు





**గాజువాక :పెన్ పవర్ ,జనవరి 23** నారా లోకేష్ జన్మదినాన్ని పురస్కరించుకుని గాజువాక తెలుగు యువత ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షుడు మనపురం గణపతి మాట్లాడుతూ మంత్రి లోకేష్ పుట్టినరోజు పురస్కరించుకొని నియోజకవర్గం లో పలు సేవా కార్యక్రమంలో చేపట్టామని, కిమ్స్ ఆస్పత్రిలో గుండె ఆపరేషన్ చేయించుకున్న పార్టీ సీనియర్ కార్యకర్తకు ఆర్థిక సాయం చేశామన్నారు, అగనంపూడి ప్రభుత్వ ఆసుపత్రిలో సుమారు వంద మంది రోగులకు పళ్ళు బ్రెడ్ అందజేశామన్నారు. విద్యా వ్యవస్థలో విప్లవాత్మక మార్పులు నారా లోకేష్ ద్వారా వచ్చాయని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలను ప్రైవేటు పాఠశాలకు పోటీగా తీర్చిదిద్దుతున్నారని అన్నారు . ఈ కార్యక్రమంలో గాజువాక తెలుగు యువత ప్రధాన కార్యదర్శి వియ్యపు నరేష్, 79వ వార్డు అధ్యక్షుడు కరణం జగదీశ్, ఉపాధ్యక్షుడు తుంపాల రమేష్, అప్పలరాజు, సాయివర్మ, మహేష్, గుప్తా, తేజ, రంజిత్, శ్రీను, వంశీ, ప్రశాంత ,భరత్,తదితరులు పాల్గొన్నారు.

## రక్తదాన శిబిరం, మెడికల్ క్యాంపుతో సేవా భావానికి నాంది





**విశాఖ దక్షిణం, పెన్ పవర్, జనవరి 23 :**విశాఖ జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో రాష్ట్ర మానవ వనరులు, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలు అత్యంత ఘనంగా నిర్వహించారు. లోకేష్ జన్మదినాన్ని ప్రజలతో కలిసి సేవా కార్యక్రమాల ద్వారా జరుపుకోవాలన్న లక్ష్యంతో ఈ కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా వీఎంఆర్డీఏ చైర్మన్ ఎం.వి. ప్రణవ్ గోపాల్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం మరియు ఉచిత మెడికల్ క్యాంపు ఏర్పాటు చేశారు. ఈ రక్తదాన శిబి రానికి యువతతో పాటు టీడీపీ కార్యకర్తల నుంచి విశేష స్పందన లభించింది. పెద్ద సం ఖ్యలో రక్తదాతలు ముందుకు వచ్చి తమ సేవాభావాన్ని చాటుకున్నారు. కార్యక్రమంలో పాల్గొన్న కార్యకర్తలు రక్తదానం, మెడికల్ క్యాంపును అభినందించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ, యువతను సేవా కార్యక్రమాల వైపు నడిపిస్తూ అభివృద్ధిసేవ రెండింటినీ సమన్వయం చేస్తున్న నాయకుడు నారా లోకేష్ ని కొనియాడారు. ప్రజల కోసం పనిచేయడమే నిజమైన నాయకత్వమని, రక్తదానం వంటి సేవా కార్యక్రమాలు సమాజానికి గొప్ప స్ఫూర్తినిస్తాయని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని వేగంగా అభివృద్ధి చేసే దిశగా లోకేష్ గారి ఆలోచనలు, చర్యలు కీలకంగా మారుతు న్నాయని, భవిష్యత్తులో ఇలాంటి మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడతామని పార్టీ నాయకులు స్పష్టం చేశారు. ఆంధ్రప్రదేశ్ శాసన మండలి ప్రభుత్వ విప్ పీవీజీఆర్ నాయుడు గణబాబు, ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణ బాబు, పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చోడే వెంకట పట్టాభిరామ్, ఎన్టీఆర్ వైద్య సేవ చైర్మన్ సీతమ్ రాజు సుధాకర్, వీఎంఆర్డీఏ చైర్మన్ ఎం.వి. ప్రణవ్ గోపాల్, మాజీ శాసన మండలి సభ్యులు దువ్వవరపు రామారావు, విశాఖ పార్లమెంటు ప్రధాన కార్యదర్శి లోడగల కృష్ణ, రాష్ట్ర పార్టీ నాయకులు కోరాడ రాజబాబు, ఆరేటి మహేష్, మీడియా కోఆర్డినేటర్ బైరెడ్డి పోతన రెడ్డి, బొట్టా వెంకటరమణ, ఈతలపాక సుజాత, కార్పొరేటర్లు కంప హనోక్, విల్లూరి భాస్కరరావు, లోడగల అప్పారావు, సారిపల్లి గోవిందా, అప్పర శ్రీవిద్య, గొలగాని పోలరావు, కోడూరు అప్పల రత్నం, బండారు అప్పారావు తదితరులు పాల్గొన్నారు. అలాగే జిల్లా నాయకులు శెట్టి గోపి, తోట శ్రీదేవి, అలితి హేమలత, దాసరి శివశంకర్ రావు, ఓమ్మి పోలరావు, గనగల సత్య, వలిసెట్టి తాతాజీ, కళ్ళ శంకర్, అనసూయ మధు, పప్పు రాజారావు, గాడి సత్యం, కండేపల్లి వరలక్ష్మి, సర్వసిద్ధి అనంతలక్ష్మి, చుక్క జోగారావు, పి. ధర్మారావు, వార్డ్ అధ్యక్షులు నక్క కనకరాజు, సన్యాసిరావు, జీవీఎంసీ కార్పొరేటర్లు, పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## అసరాడలో యువశేఖర్‌మత్స్యరాజు జ్ఞాపకార్థ క్రికెట్ టోర్నమెంట్

- విజేతలకు బహుమతుల ప్రదానం



**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, జనవరి 23:**గూడెం కొత్తవీధి మండలం రింతాడ పంచాయతీ పరిధిలోని అసరాడ గ్రామంలో యువశేఖర్, మత్స్యరాజు జ్ఞాపకార్థంగా నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ ఘనంగా ముగిసింది. ఈ టోర్నమెంట్‌లో పెదవలస జట్టు ప్రథమ బహుమతిగా రూ. 20,000 నగదు మరియు షీల్డ్‌ను, మంగళపాలెం జట్టు ద్వితీయ బహుమతిగా రూ. 10,000 నగదు మరియు షీల్డ్‌ను గెలుచుకున్నాయి. విజేత జట్లకు గూడెం కొత్తవీధి సర్కిల్ ఇన్స్పెక్టర్ సుధాకర్, మాజీ గిరిజన సహకార సంస్థ చైర్మన్ ఎం.వి.వి.ఎస్. ప్రసాద్, గూడెం కొత్తవీధి వైసీపీ మండల అధ్యక్షుడు కంకిపాటి గిరిప్రసాద్, తెదేపా మండల అధ్యక్షుడు పోత్తూరు కొండలరావు, రింతాడ ఉపసర్పంచ్ సోమేష్ చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో భారత్ ఆదివాసి పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు మోట్టడం రాజబాబు, తెదేపా మాజీ జడ్పిటిసి నలిని కృష్ణ, సాగిన రామన్న పడాల్, గూడెం కొత్తవీధి మండల వైసీపీ ఎస్టీ సెల్ అధ్యక్షుడు కంకిపాటి నారాయణతో పాటు గ్రామస్తులు, క్రికెట్ మేనేజ్‌మెంట్, ఆర్గనైజింగ్ కమిటీ సభ్యులు భాను ప్రకాష్, టీం సభ్యులు తదితరులు పాల్గొన్నారు. గ్రామస్తుల సంపూర్ణ సహకారం వల్లే ఇంతటి పెద్ద టోర్నమెంట్‌ను విజయవంతంగా నిర్వహించగలిగామని ఆర్గనైజింగ్ కమిటీ సభ్యులు తెలిపారు. సహకరించిన అందరికీ వారు కృతజ్ఞతలు తెలిపారు.

## యువ కిషోరం లోకేష్ జన్మదిన వేడుకలను ఘనం నిర్వహించిన లోకేష్ ప్రజాశక్తి ఫౌండేషన్



86 వార్డ్ లో పలు సేవా కార్యక్రమలు పాల్గొన్న కూటమి నాయకులు



**కూర్మన్న పాలెం :పెన్ పవర్ ,జనవరి 23 :** రాష్ట్ర మంత్రి, తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ బాబు జన్మదిన సందర్భంగా స్థానిక వార్డు నాయకులు, లోకేష్ ప్రజాశక్తి ఫౌండేషన్ అధ్యక్షుడు చదరం తులసీ రామ్ ఆధ్వర్యంలో పవన్ సాయి హాస్పిటల్, చారిటబుల్ ట్రస్ట్ అధినేత రామారావు సౌజన్యంతో కూర్మన్నపాలెం గౌరీ నగర్ లో మెడికల్ క్యాంపు నిర్వహించారు . వైద్య శిబిరానికి వచ్చిన్న రోగులకు పలు రకాల పరీక్ష చేసి మందులు ఉచితంగా పంపిణీ చేశారు .

వార్డ్ టిడిపి నాయకులు వేగుంట శ్రీనివాస, రమేష్, సుబ్బయ్య, జనసేన నాయకుడు కాదా శీను , బీసీ నాయకుడు డివి సత్య రావు, పప్పు రాజారావు, లోకేష్ ప్రజాశక్తి ఫౌండేషన్ నాయకుడు కాలపాల శ్రీనివాసరావు, పద్మ , శ్వేత కుమారి , శేఖర్ , వార్డ్ నాయకులు, వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు...

## పాడేరు రహదారులు మరియు భవనాలు ఈ ఈ బాల సుందరం బాబు ఆకస్మిక మరణం



**పాడేరు , పెన్ పవర్,జనవరి 23:** అల్లూరి సీతారామరాజు జిల్లా రహదారులు మరియు భవనాలు శాఖలో పాడేరులో పనిచేస్తున్న ఈ ఈ బాల సుందరం బాబు గారు శుక్రవారం ఆకస్మిక మరణం చెందారు. కొన్ని రోజులుగా అస్వస్థకు గురై విశాఖపట్నం పినాకిల్ హాస్పిటల్లో చికిత్స పొందుతూ శుక్రవారం సాయంకాలం మరణించారు.

ఈ ఈ రహదారులు మరియు భవనాలు మరణవార్త తెలియగానే జిల్లా కలెక్టర్ మరియు జిల్లా యంత్రాంగం మృతుని కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ వారి ఆత్మకు శాంతి చేకూరాలని తెలిపారు.

## డింగిరాయిలో విద్యుత్ సమస్యట్రాన్స్ఫార్మర్ మార్పు కోసం విన్నపం

జనసేన నేత ఊలం ఈశ్వరరావు



**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, జనవరి 23:** అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్త వీధి మండలం సంకాడ గ్రామ పంచాయతీకి చెందిన చివరి గ్రామం డింగిరాయిలో 45 కుటుంబాలకు విద్యుత్ సరఫరా అసమర్థత కారణంగా తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి. గ్రామంలోని ట్రాన్స్ఫార్మర్ కెపాసిటీ తక్కువగా ఉండటంతో విద్యుత్ లోడ్ తీసుకోలేకపోవడం, ప్రజలకు రోజువారీ పనుల్లో ఆటంకంగా మారింది. ఇదే సమయంలో గ్రామానికి కొత్తగా పిడబ్ల్యూఎస్ (పబ్లిక్ వాటర్ సప్లై) స్కీమ్ కూడా ప్రారంభమైనప్పటికీ, ట్రాన్స్ఫార్మర్ సామర్థ్యం తక్కువగా ఉండటం వల్ల నీటి పంపిణీ నిలిచిపోయినట్టు గ్రామస్థులు అంటున్నారు. ఈ సమస్యను దృష్టిలో పెట్టుకొని, సంకాడ పంచాయతీ జనసేన పార్టీ అధ్యక్షుడు ఊలం ఈశ్వర్ రావు డింగిరాయి గ్రామవాసుల తరపున జిల్లా కలెక్టర్ అల్లూరి సీతారామరాజు వారికి దరఖాస్తు విన్నపం పంపారు. దరఖాస్తులో గ్రామానికి కొత్త ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు చేసి, త్రాగునీటి సరఫరాను సక్రమంగా ప్రారంభించాలని కోరారు. గ్రామస్థులు ఈ సమస్యకు తక్షణ పరిష్కారం తీసుకోవాలని, లేకపోతే ప్రజల జీవిత విధానంపై తీవ్ర ప్రభావం ఉంటుందని ఆందోళన వ్యక్తం చేశారు.

# యువతకు ఉద్యోగాలే లక్ష్యంగా పారిశ్రామిక విప్లవానికి శ్రీకారం



* ప్రజల తీర్పును గౌరవించి జగన్ అసెంబ్లీకి రావాలి
* టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు

**విశాఖ దక్షిణం, పెన్ పవర్, జనవరి 23:**నారా లోకేష్ పుట్టినరోజు వేడుకలు కేవలం ఆనందోత్సవాలకే పరిమితం కాదని, ఆయన నాయకత్వంపై రాష్ట్ర ప్రజలు, తెలుగుదేశం పార్టీ శ్రేణులు ఉంచుకున్న అపార నమ్మకానికి ఇవి ప్రతీకలని టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివా సరావు అన్నారు. మంగళగిరిలోని ఎన్టీఆర్ భవన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.నారా లోకేష్ బాబుకు హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన పల్లా, పార్టీని ఆధునిక దిశ లో నడిపించే స్పష్టమైన విజన్, నిరంతర శ్రమ తో పనిచేసే తత్వం ఉన్న నాయకుడిగా లోకేష్ బాబు నిలుస్తున్నారని కొనియాడారు. లోకేష్ బాబు కేవలం టీడీపీ నాయకుడు మాత్రమే కాకుండా, రాష్ట్ర భవిష్యత్తును ముందుకు నడిపించే "గ్రోత్ ఇంజిన్" అని అభివర్ణించారు.

అభివృద్ధి ఒక ప్రాంతానికే పరిమితం కాకూడ దన్న ఆలోచనతో రాష్ట్రవ్యాప్తంగా పెట్టుబడుల వికేంద్రీకరణకు లోకేష్ బాబు శ్రీకారం చుట్టారని తెలిపారు. దేశం మొత్తం లోకి వస్తున్న పెట్టుబ డుల్లో సుమారు 25 శాతం వాటా ఆంధ్రప్రదేశ్‌కు దక్కేలా చేయడంలో ఆయన కీలక పాత్ర పోషి స్తున్నారని అన్నారు. ఇది పారిశ్రామిక వేత్తలు ఆయన నాయకత్వంపై ఉంచుకున్న విశ్వాసా నికి నిదర్శనమని పేర్కొన్నారు.రాయలసీమను డ్రోన్ హబ్, ఏరోస్పేస్, గ్రీన్ ఎనర్జీ కేంద్రంగా, అమ రావతిని క్వాంటం వ్యాలీగా, రాజధానిగా అభి వృద్ధి చేస్తున్నామని చెప్పారు. విశాఖను డేటా సెంటర్లు, కాగ్నిజెంట్, టీసీఎస్ వంటి అంతర్జాతీ య ఐటీ దిగ్గజ సంస్థలతో ఐటీ హబ్‌గా తీర్చి దిద్దుతున్నామని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా సుమారు 26 లక్షల ఉద్యోగాల కల్పన లక్ష్యం గా పెట్టుకుని పెట్టుబడులను ఆహ్వానిస్తున్నామ న్నారు.గతంలో డావోస్ పర్యటనలు కేవలం ఫోటో అవకాశాలకే పరిమితమయ్యాయని, కానీ లోకేష్ బాబు పర్యటనల ఫలితంగాఆర్ యం జడ్ వంటి సంస్థలు విశాఖలో 10 బిలి యన్ డాలర్ల పెట్టుబడులతో గ్లోబల్ క్యాపబిలిటీ పార్క్ ఏర్పాటు చేయడానికి ముందుకు వచ్చా యని చెప్పారు. మాటల్లో కాదు, చేతల్లో అభి వృద్ధిని చూపిస్తున్న నాయకుడు లోకేష్ బాబు అని స్పష్టం చేశారు.లోకేష్ బాబు అంతర్జాతీ యంగా ఆంధ్రప్రదేశ్ బ్రాండ్ ఇమేజ్‌ను పెంచుతు న్నారని, అమెరికా, ఆస్ట్రేలియా, కెనడా వంటి దేశాల్లో పర్యటించి గ్లోబల్ ఇన్వెస్టర్లతో చర్చలు జరిపిన ఫలితంగానే భారీ పెట్టుబడులు రాష్ట్రానికి వస్తున్నాయని తెలిపారు. 'ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్' కంటే ముందుకు వెళ్లి 'స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్' అనే కొత్త దిశను ప్రవేశపెట్టారని అన్నారు. ఇన్సెంటివ్స్ విషయం లో ఆలస్యం లేకుండా ఎస్క్రో అకౌంట్ల ద్వారా చెల్లింపులు చేసి పెట్టుబడిదారుల్లో విశ్వాసం పెంచుతున్నారని వివరించారు.గత వైసీపీ పాలనలో పెట్టుబడిదారులను వేధించడం వల్ల లూలు గ్రూప్, ఫ్రాంక్లిన్ టెంపుల్టన్, జాకీ వంటి సంస్థలు రాష్ట్రాన్ని విడిచిపెట్టాయని, దాంతో ఏపీ ప్రతిష్ఠ దెబ్బతిందని విమర్శించారు. కేవలం అప్పులు చేసి సంక్షేమం నడవదని, సంపద సృష్టించాలంటే పరిశ్రమలు రావాల్సిందేనని స్పష్టం చేశారు.లోకేష్ బాబు 3132 కిలోమీటర్ల పాదయాత్ర ద్వారా ప్రతి జిల్లా, ప్రతి నియోజకవ ర్గంలో ప్రజల సమస్యలను స్వయంగా తెలుసు కున్నారని, ఇప్పుడు ఆ అనుభవంతో ప్రాంతాల కు తగిన పరిశ్రమలను తీసుకువస్తున్నారని తెలిపారు. ఉత్తరాంధ్ర నుంచి రాయలసీమ వరకు సమాన అభివృద్ధే లక్ష్యమన్నారు.

కూటమిని కూల్చాలన్న ప్రతిపక్ష కలలు నెరవే రవని, ఇది నాయకుల మధ్య ఒప్పందం కాదని, ప్రజలు ఆశీర్వదించిన బలమైన బంధమని స్పష్టం చేశారు. ప్రజల తీర్పును గౌరవించి జగన్ రెడ్డి అసెంబ్లీకి రావాలని హితవు పలికారు. అసెంబ్లీకి రాకుండా జీతాలు తీసుకోవడం నైతికం కాదని వ్యాఖ్యానించారు.అభివృద్ధిని కోరుకునే ప్రజలే ఈ కూటమిని గెలిపించారని, కుయుక్తులతో దీనిని విడదీయలేరని పల్లా శ్రీనివాసరావు స్పష్టం చేశారు.

03
ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో
కోర్టు పబ్లికేషన్ యాడ్స్
కేవలం
యాడ్ 500/-
'పొ. 12 సెం.మీ. వె. 8 సెం.మీ'
'మరిన్ని వివరాలకు సంప్రదించండి '
93948 55244
షరతులు వర్తిస్తాయి

## కృష్ణాపురం గ్రామంలో అధికారుల తనిఖీలు



**పద్మనాభం, పెన్ పవర్, జనవరి 23 :**పద్మనాభం మండలం కృష్ణాపురం గ్రామాన్ని ఆర్డిఓ సంగీత్ మాధుర్ సందర్శించారు. గ్రామా నికి చెందిన మోకర నాగరాజు ఇచ్చిన ఫిర్యాదు మేరకు భీమిలి తాసిల్దార్, గనుల శాఖ డీడీతో పాటు సంబంధిత శాఖల అధికారులు సంయు క్తంగా తనిఖీలు నిర్వహించారు.స్థానిక పరిస్థి తులను పరిశీలించిన అధికారులు, ఫిర్యాదులో పేర్కొన్న అంశాలపై పూర్తి స్థాయిలో వాస్తవాలు సేకరిస్తున్నట్లు తెలిపారు. ప్రజల సమస్యలకు త్వరలోనే న్యాయం జరిగేలా చర్యలు తీసుకుం టామని అధికారులు హామీ ఇచ్చారు.

ఈ తనిఖీలతో కృష్ణాపురం గ్రామ ప్రజల్లో ఆశా భావం నెలకొంది. త్వరలోనే అనుకూల నిర్ణయం వెలువడే అవకాశాలు ఉన్నాయని స్థానికులు ఆశిస్తున్నారు

## విశాఖలో భారత తీర రక్షక దళం ఆధ్వర్యంలో సముద్ర న్యాయ సదస్సు




**విశాఖ దక్షిణం, పెన్ పవర్, జనవరి 23 :**
అంతర్జాతీయ సముద్ర న్యాయ రంగంలో జరుగుతున్న తాజా పరిణామాలపై అధికారుల అవగాహనను పెంచే లక్ష్యంతో భారత తీర రక్షక దళం ఈస్టర్న్ సీబోర్డ్ హెడ్‌క్వార్టర్స్, విశాఖప ట్నంలో రెండు రోజుల పాటు జనవరి 2223, 2026 మారిటైమ్ లా వర్క్‌షాప్ నిర్వహించింది.

ఈ వర్క్‌షాప్ ప్రారంభ సమావేశంలో ఈస్టర్న్ సీబోర్డ్ కోస్ట్ గార్డ్ కమాండర్ అడిషనల్ డైరెక్టర్ జనరల్ డోన్నీ మైకేల్, పీటీఎం, టీఎం ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభ ఉపన్యాసం చేశారు. అంతర్జాతీయ సముద్ర న్యాయ చట్టాల అమలు, వాటి చట్టబద్ధత, అలాగే భారత సందర్భంలో ఉన్న పరిమితులు, సవాళ్లపై ఆయన విస్తృతంగా వివరించారు. ముఖ్యంగా సముద్ర న్యాయ వ్యవస్థలో ఉన్న 'గ్రే ఏరియాస్'పై కేస్ స్టడీలతో తన అనుభవాన్ని అధికారులతో పంచుకున్నారు.

రెండు రోజుల పాటు సాగిన ఈ వర్క్‌షాప్‌లో ప్రెజెంటేషన్లు, ఇంటరాక్టివ్ సెషన్లు, టేబుల్‌టాప్ ఎక్సర్‌సైజ్‌లు నిర్వహించి, అనుకరణాత్మక పరిస్థితుల ద్వారా అధికారులకు శిక్షణ అందించారు. ఈ కార్యక్రమాన్ని భారత నౌకాదళం మరియు భారత తీర రక్షక దళం అధికారులకు సంయుక్తంగా నిర్వహించడం విశేషం.భారత తీర రక్షక దళంభారత నౌకాదళం మధ్య సమన్వయం, పని స్థాయి సహకారాన్ని మరింత బలోపేతం చేయడం, జాతీయ సముద్ర ప్రయోజనాల పరిరక్షణతో పాటు సముద్ర భద్రతను మరింత దృఢంగా చేయడం ఈ వర్క్‌షాప్ ప్రధాన ఉద్దేశంగా నిర్వాహకులు తెలిపారు.

## నారా లోకేష్ జన్మదిన సందర్భంగా 54 వ వార్డ్ లో అంగనవాడి స్కూల్ పిల్లలకు

### స్లేట్, పెన్సిల్స్, చాక్లెట్స్, బిస్కెట్స్, ఫ్రూట్స్, పంపిణీ



**విశాఖ పెన్ పవర్ జనవరి 23,** తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర మంత్రివర్యులు నారా లోకేష్ జన్మదిన సందర్భంగా,మన పార్లమెంట్ సభ్యులు భరత్ ఆదేశాల మేరకు, ఈరోజు కప్పరాడ హై స్కూల్ లో ఉన్న అంగనవాడి స్కూల్ పిల్లలకు జీవీఎంసీ 54 వ వార్డ్ టిడిపి అధ్యక్షులు కార్తీక్ కుట్ట ఆధ్వర్యంలో స్లేట్, పెన్సిల్స్, చాక్లెట్స్, బిస్కెట్స్, ఫ్రూట్స్, పంపిణీ చేయడం జరిగింది.ఈ విధంగా కార్తీక్ కుట్ట మాట్లాడుతూ పిల్లలుకు లోకేష్ బాబు పుట్టిన రోజు సందర్భంగా ఈ కార్యక్రమం చేయడం చాలా ఆనందం గా ఉంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డ్ సెక్రటరీ ఉప్పాడ శేఖర్, బిజెపి అధ్యక్షులు రాంబాబు, బిజెపి నారాయణ, టిడిపి సీనియర్ నాయకులు మాధవరావు, కొలుసు సత్యారావు, ఆదినారాయణ, యువత ప్రెసిడెంట్ అవునపు శ్రీనివాస్, మహిళా సెక్రెటరీ అచ్యుతాంబ, పాల్గొనడం జరిగింది.

## సరస్వతీ అమ్మవారి జన్మదిన మాఘశుద్ధ వసంతపంచమి వేడుకలు





### విజ్ఞాన భారతి పాఠశాలలో చదువుల తల్లి అక్షరాభ్యాసం

**చింతపల్లి పెన్ పవర్ జనవరి 23:-**చింతపల్లి మండల కేంద్రం అంతర్ల గ్రామంలో ఉన్న విజ్ఞాన భారతి పాఠశాలలో వసంత పంచమి కార్యక్రమం అతి వైభవంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం చదువుల తల్లి శ్రీ సరస్వతీ అమ్మవారి జన్మదిన వేడుకలలోభాగంగా నిర్వహించారు. ప్రతి సంవత్సరం మాఘ శుద్ధ పంచమి నాడు సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహిస్తారు. ఈ రోజున 3 సంవత్సరాల నిండిన చిన్నారులకు సామూహిక అక్షరాభ్యాసం చేయిస్తే మంచి నడవడిక,జ్ఞానం, చదువు పిల్లలకు వస్తాయని నమ్ముతారు. భారతీయ విద్యా కేంద్రం కార్యదర్శి వి ఆర్ సత్యనారాయణ మాట్లాడుతూ విద్యతో పాటు మంచి సంస్కారం పిల్లలకు అందించాలి, విలువలతో కూడిన విద్య అందించాలి అనే ఉద్దేశ్యంతో ప్రతి సంవత్సరం ఈ సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమం ప్రతి పాఠాశాల కేంద్రంగా నిర్వహిస్తున్నామని ,దేశవ్యాప్తంగా 27000 పాఠశాలలు ఉన్నాయని ఇవన్నీ విద్యార్థులను మంచి పౌరులుగా సమాజానికి అందిస్తుంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏ వి ఎస్ ఆచార్యులు బి.వి. కె.ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ సీతామహాలక్ష్మీ ఎం పి డి ఓ,బి ఏ. బి ల్ మూర్తి ,చింతపల్లి మండల విద్యాశాఖ అధికారి పి. వి వి.ప్రసాద్,విజ్ఞాన భారతి పాఠశాల అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు కె రాజారావు, పాఠశాల కరస్పాండెంట్ జి. మోహన్ రావు హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి 87 మంది విద్యార్థులు సామూహిక అక్షరాబ్యాసం (అక్షర స్వీకరణ మహోత్సవం) చేయించుకున్నట్లు పాఠశాల ప్రధాన చార్యులు పి. వెంకటేష్ తెలిపారు.

## విజ్ఞాన్ ఇంజనీరింగ్ కళాశాలలో జాతీయ రోడ్డు సురక్షిత అవగాహనా కార్యక్రమం





**కూర్మన్నపాలెం :పెన్ పవర్ , జనవరి 23:**విజ్ఞాన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ ఆటోనమస్ దువ్వాడ విద్యార్థులు మరియు సిబ్బందితో రోడ్డు,ప్రమాదాల నివారణ పై సురక్షా అవగాహన , జాతీయ రోడ్డు సురక్షిత నెల అవగాహనా సదస్సు ను కళాశాల ప్రాంగణం లో నిర్వహించారు .

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా ఆర్. చి. శ్రీనివాస్, డిప్యూటీ కమిషనర్ ఆఫ్ ట్రాన్స్‌పోర్ట్, వి. జయప్రకాశ్, రీజనల్ ట్రాన్స్‌పోర్ట్ ఆఫీసర్, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, హాజరయ్యారు. ముఖ్య అతిధులు మాట్లాడుతూ ట్రాఫిక్ నియమాలను తూచా తప్పకుండా పాటించడం, బాధ్యతాయుతమైన డ్రైవింగ్ ప్రవర్తన, మరియు రోడ్డు ప్రమాదాలను తగ్గించడంలో యువత పాత్ర ముఖ్యమని అన్నారు . అవగాహన, క్రమపద్ధతి , పౌర బాధ్యత రోడ్లను భద్రంగా ఉంచడానికి కీలకమన్నారు .

కార్యక్రమం ఎం. ఓ. జాస్మిన్, కె. ప్రసన్నలత, అసిస్టెంట్ ప్రొఫెసర్లు, కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగం పర్యవేక్షణ లో కార్యక్రమం నిర్వహించారు .

డా. జె. సుధాకర్, ప్రిన్సిపల్; డా. వి. మధుసూదన రావు, రెక్టర్; మరియు శ్రీ చి. సివరామ కృష్ణ, డీన్ స్టూడెంట్ ఆఫైర్స్, మరియు ఫ్యాకల్టీ సభ్యులు ముఖ్య అతిధులను సత్కరించి, రోడ్డు సురక్షా అవగాహన పెంపొందించే వారి విలువైన కృషిని అభినందించారు.




## 85 వార్డ్ లో ఘనంగా ఐటి,విద్యా శాఖ మంత్రి లోకేష్ పుట్టిన రోజు వేడుకలు





**గాజువాక :పెన్ పవర్ ,జనవరి 23** ఐటి , విద్యాశాఖ మంత్రివ నారా లోకేష్ బాబు పుట్టినరోజు సందర్భంగా 85వ వార్డు తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు కర్రి దశేంద్ర ఆధ్వర్యంలో పెదమడక సంపత్ వినాయక గుడిలో ప్రత్యేక పూజలు చేయించి కేక్ కట్ చేసారు . ఈ సందర్భంగా దశేంద్ర మాట్లాడుతూ నారా లోకేష్ కార్యకర్తల సంక్షేమం కోసం టిడిపి సభ్యత్వం కార్డు ద్వారా ప్రమాదవశాత్తు ఎవరైనా మరణించిన 5 లక్షల రూపాయలను ఇన్సూరెన్స్ ద్వారా అందేలాగా పథకం ప్రవేశపెట్టారని, ఆంధ్రప్రదేశ్ కి ఐటి కంపెనీలు రావడంలో ప్రముఖ పాత్ర పోషిస్తున్నారని, నాయకులను కార్యకర్తలను సమన్వయం చేస్తూ తెలుగుదేశం పార్టీని బలోపేతం చేయడం లో ప్రత్యేక పాత్ర పోషిస్తూ ముందుకు వెళ్తున్నారని, అన్నారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ ఉపాధ్యక్షుడు కరణం సత్యారావు, ఇల్లపు ప్రసాదు, దొక్కా రమేష్, బలిరెడ్డి సత్యనారాయణ,శీరంశెట్టి బాబ్జి, గొల్లవిల్లి నూకరాజు, గజ్జల నూకరాజు, గుదే శంకర్, తలారి శ్రీను, దుల్ల చెల్లారావు, సర్వశుద్ధి అప్పారావు, ఎలమంచిలి రమణ, జవాదుల ప్రసాదు, శ్రీను, మహిళా అధ్యక్షురాలు గీతా అన్నపూర్ణ, గాజువాక మహిళా ఉపాధ్యక్షురాలు సత్యవతి, ఈగల లోకేశ్వరి, గోపిశెట్టి పద్మ, సుధ తదితరులు పాల్గొన్నారు.

## యువ నేత నారా లోకేష్ పుట్టినరోజు వేడుక

### సంకాడ పంచాయతీ టీడీపీ గ్రామ కమిటీ అధ్యక్షులు కేక్ కట్ చేసి శుభాకాంక్షలు



**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, జనవరి 23:**అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్తవీధి మండలం సంకాడ పంచాయతీ లో తెలుగుదేశం పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు దేశగిరి గోవిందరావు ఆధ్వర్యంలో యువ నేత నారా లోకేష్ పుట్టినరోజు వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యక్రమంలో పాల్గొన్న పార్టీ కార్యకర్తలు, మద్దతుదారులు కేక్ కట్ చేసి ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు.ఈ సందర్భంగా దేశగిరి గోవిందరావు మాట్లాడుతూ, "నారా లోకేష్ ఐటీ శాఖ మరియు విద్యాశాఖ మంత్రి గా విధులు నిర్వహిస్తూ రాష్ట్ర సేవలో ఉన్నారు. ఆయన తాతకు తగ్గ మనవడు, తండ్రికి తగ్గ వారసుడు" అని కొనియాడారు. అలాగే యువ నాయకుడిగా ప్రజల సేవలో నార లోకేష్ ప్రతిష్టాత్మక పాత్ర పోషిస్తున్నారని పేర్కొన్నారు.పార్టీ కార్యకర్తలు, గ్రామ కమిటీ సభ్యులు, స్థానికులు కూడా నారా లోకేష్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో పంచాయతీ యువ నాయకులు, నాయకుల కుటుంబసభ్యులు పాల్గొన్నారు.

# పడిన చోట నిలబడి చూపిన నాయకుడు లోకేష్





✸ టిడిపి ప్రధాన కార్యదర్శి చింతకాయల విజయ్

**నర్సీపట్నం, పెన్ పవర్ (జనవరి 23)** :మంగళగిరి నియోజకవర్గంలో 2019లో ఓడిపోయినప్పటికీ, అదే నియోజకవర్గంలో తిరిగి ప్రజల మన్ననలు పొందిన గొప్ప పోరాటయోధుడు నారా లోకేష్ అని రాష్ట్ర టిడిపి ప్రధాన కార్యదర్శి చింతకాయల విజయ్ కొనియాడారు. విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ 43 జన్మదిన వేడుకలు నర్సీపట్నంలో అట్టహాసంగా నిర్వహించారు. భారీ జన సందోహం మధ్య చింతకాయల విజయ్ కేక్ కటింగ్ నిర్వహించారు. అనంతరం భారీ అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్లో నిరుద్యోగ యువతకు ఉద్యోగ కల్పన లక్ష్యంగా లోకేష్ పని చేస్తున్నారని అన్నారు. యువగళం పాదయాత్రలో ప్రజల కష్టాలు తెలుసుకున్న లోకేష్, అవి నెరవేర్చే దిశగా అడుగులు వేస్తున్నారన్నారు. పార్టీ కోసం కష్టపడే కార్యకర్తలకు లోకేష్ అండగా ఉంటున్నారని, రాష్ట్రంలో ఏ మారుమూల గ్రామంలో చిన్న సంఘటన జరిగిన వెంటనే స్పందిస్తున్నారు అనేందుకు కొన్ని ఉదాహరణలను సభలో వివరించారు. జాతీయ పార్టీలకు లేనివిధంగా కోటి సభ్యత్వాలు చేయించడమే కాకుండా, సభ్యత్వంతో పాటు ఇన్సూరెన్స్ ను కూడా అమలు చేయడం గొప్ప విషయం అన్నారు. నందమూరి తారకరామారావు, నారా చంద్రబాబు నాయుడు ఇరువురి నుండి రాజకీయ లక్షణాలు పుణికి పుచ్చుకున్న నాయకుడని అన్నారు. లోకేష్ నాయకత్వంలో తెలుగుదేశం పార్టీ భవిష్యత్తు బ్రహ్మాండంగా ఉంటుందన్న ఆశాభావం ఆయన వ్యక్తం చేశారు. రానున్న స్థానిక ఎన్నికలలో పార్టీ గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు పనిచేయాలని పిలుపునిచ్చారు. కొంతమంది వెన్నుపోటు రాజకీయాలు చేస్తున్నారని, అటువంటి వారికి పార్టీలో గుర్తింపు ఉండదని హెచ్చరించారు. పార్టీ ఓడిపోయిన పర్వాలేదు కానీ వైసీపీ నాయకులతో చెట్టపట్టాలు వేసుకొని తిరగడం సహించనని అన్నారు. నర్సీపట్నం పెద్ద చెరువులో 108 అడుగుల శివపార్వతుల విగ్రహాన్ని ఏర్పాటు చేయనున్నట్లు సభలో విజయ్ ప్రకటించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ గవిరెడ్డి వెంకటరమణ, జడ్పిటిసి సుకల రమణమ్మ, జిల్లా అధికార ప్రతినిధి లాలం శ్రీరంగస్వామి, దుర్గా మల్లేశ్వర ఆలయ కమిటీ చైర్మన్ జంపన నాగేంద్రరాజు, నూకాంబిక ఆలయ కమిటీ చైర్మన్ కొరుప్రోలు శ్రీనివాసరావు, గుడబండి నాగేశ్వరరావు, గొలుసు నరసింహమూర్తి, నాలుగు మండలాల నుంచి యువ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## న్యాయవాది వృత్తిలోఉత్తమ సేవలకు ప్రశంసలు



**గాజువాక : పెన్ పవర్ ,జనవరి 23**
అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన గాజువాక కోర్ట్ ఏసిజిఎం మూడవ అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ టి వాణి కి నగర సీపీ శంకబ్రత బాగ్చి చేతులు మీదుగా అవార్డు అందజేశారు .క్రిమినల్ కేసులను విచారించడంలో ప్రభుత్వం తరపున మూడవ అసిస్టెంట్
పబ్లిక్ ప్రాసిక్యూటర్ గా విధులను నిర్వయించడంలో ఉత్తమ ప్రతిభ కనబరిచారు .ప్రజలకి సేవలు అందించే విషయంలో రాజీ పడని, విధుల నిర్వహణలో సాంకేతికతను ఉపయోగించిన అధికారులకి మెమొంటో అందించారు .గాజువాక కోర్ట్ ఏసిజిఎం లో గత 3 సంవత్సరాలుగా అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ గా న్యాయ వ్యవస్థకు దోహదపడటానికి ,శాంతిభద్రతలను కాపాడడంలో ఎంతో కృషి చేశారు .2008 ఏళ్ల నుంచి అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ గా విధులను నిర్వయించడంతో ఈ అవార్డు 2 వ సారి రావడం జరగింది .పలు సేవలు అందించిన వాణి కి ఉత్తమ పురస్కారం అందుకోవడంతో పలువురు న్యాయవాదులు ఆమెను అభినందించారు .ఈ కార్యక్రమంలో పోలీసు ఉన్నతాధికారులు ,తదితరులు పాల్గొన్నారు .

## నేడు జీకే వీధిలో ఎమ్మెల్యే ఆధ్వర్యంలో

# వైసీపీ నేతలు సమావేశం

వైసిపి మండల అధ్యక్షులు కంకిపాటి గిరిప్రసాద్



**గూడెం కొత్త వీధి,పెన్ పవర్, జనవరి 23:** అల్లూరి సీతారామరాజు జిల్లా వైసీపీ అధ్యక్షులు ఎమ్మెల్యే మత్స్యరాస విశ్వేశ్వర రాజు ఆధ్వర్యంలో జీకే వీధి మండల కేంద్రానికి శనివారం (24-01-26) ఉదయం 10 గంటలకు పార్టీ సంస్థాగత కమిటీల ఏర్పాట్లు, కమిటీల క్లస్టర్ ఇంచార్జి నియామకాలు తదితర అంశాలపై మండల నాయకత్వానికి దిశానిర్దేశం ఇవ్వడానికి విశేష సమావేశం నిర్వహించనున్నట్లు వైసిపి మండల అధ్యక్షులు కంకిపాటి గిరిప్రసాద్ తెలిపారు.ఈ కార్యక్రమంలో అరుకు పార్లమెంట్ పరిశీలకులు, ప్రముఖ నాయకులు బొడ్డెడ ప్రసాద్ ఎమ్మెల్యే విశ్వేశ్వర రాజుతో కలిసి హాజరయ్యే అవకాశం ఉందని పార్టీ మండల అధ్యక్షులు కంకిపాటి గిరి ప్రసాద్ తెలిపారు. జీకే వీధి మండలంలోని ఎంపీపీ, జడ్పీటీసీ, వైస్ ఎంపీపీ, సర్పంచ్‌లు, ఎంపీటీసీ, మండల ఉపాధ్యక్షులు, మండల ప్రధాన కార్యదర్శులు, మండల కార్యవర్గ సభ్యులు, పంచాయతీ స్థాయి పార్టీ అధ్యక్షులు, రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ, మండల, పంచాయతీ స్థాయిలోని అనుబంధ సంఘాల నాయకులు, మాజీ పిఎసిఎస్ చైర్మన్లు,మార్కెట్ కమిటీ చైర్మన్, వైస్ చైర్మన్, డైరెక్టర్ వంటి నామినేటెడ్ పదవుల బాధ్యతలు నిర్వహిస్తున్న వారు పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు.పార్టీ నాయకులు, ఈ సమావేశం ద్వారా మండల స్థాయిలో పార్టీ కార్యకలాపాలను మరింత సమర్థవంతంగా నిర్వహించేందుకు కొత్త కమిటీల ఏర్పాట్లు మరియు బాధ్యతల నియామకాలను నిర్వహించాలని భావిస్తున్నారు.

# చింతపల్లి లో నారా లోకేష్ జన్మదిన వేడుకలు

గ్రామ కమిటీ అధ్యక్షుడు రీమల ఆనంద్



**చింతపల్లి పెన్ పవర్ జనవరి 23:** చింతపల్లి మండల కేంద్రంలో తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ జన్మదిన వేడుకలు శుక్రవారం అత్యంత ఉత్సాహంగా జరిగాయి. టిడిపి గ్రామ కమిటీ అధ్యక్షుడు రీమల ఆనందరావు నేతృత్వంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని ఆయనకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు. ముఖ్య అతిథులుగా పాల్గొన్న టిడిపిమండల అధ్యక్షుడు పూర్ణచంద్రరావు, మాట్లాడుతూ.. నారా లోకేష్ యువతకు స్ఫూర్తిప్రదాతగా నిలుస్తున్నారని, పార్టీ బలోపేతానికి ఆయన చేస్తున్న కృషి అభినందనీయమని కొనియాడారు. భవిష్యత్తులో ఆయన నాయకత్వంలో రాష్ట్రం మరింత ప్రగతి పథంలో పయనిస్తుందని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు చల్లంగి లక్ష్మణరావు, బేతాళు డు జ్ఞానేశ్వరి, ఈశ్వరమ్మ, అరకు పార్లమెంట్ బీసీ సెల్ ఉపాధ్యక్షుడు లక్కోజు నాగ భూషణం తదితరులు పాల్గొని లోకేష్ గారికి నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలు ప్రసాదించాలని ఆకాంక్షించారు.

# పేద మహిళలకు చీరలు పంపిణీ

11 వ వార్డులో కాకి గంగరాజు ఆధ్వర్యంలో లోకేష్ జన్మదిన వేడుక



**విశాఖ తూర్పు,పెన్ పవర్, జనవరి 23:**నియోజకవర్గం 11వ వార్డులో ఐటి విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ జన్మదిన సందర్భంగా కాకి గంగరాజు ఆధ్వర్యంలో వార్డులో ఘనంగా నిర్వహించిచారు, కార్యక్రమానికి వెలగపూడి ప్రతాప రుద్ర, ముఖ్య అతిథులుగా పాల్గొని 300 మంది పేద మహిళకు చీరలు పండ్లు పంపిణీ చేశారు, సందర్భంగా కార్యక్రమాలు ఏర్పాటు చేసిన కాకి గంగరాజును ఆయన అభినందించారు. కార్యక్రమంలో వార్డ్ ఇంచార్జ్ రాగతి అచ్యుత్ రావు, సీనియర్ నాయకులు కృష్ణంరాజు,మూది అప్పారావు,జ్యోతి,జనసేన పార్టీ వార్డు అధ్యక్షులు సారిపల్లి రాము,పేపర్ నాయుడు,లింగం సత్యనారాయణ,బర్రి సూర్యనారాయణ,సిహెచ్. ఆదినారాయణ రాజు,బోయి శ్రీను,సబ్బవరపు అప్పలనాయుడు, వెంకటరమణ.నసేన వీర మహిళ రాజేశ్వరి, రావాడ జయ సీత,పద్మజా మరియు తెలుగుదేశం పార్టీ అభిమానులు పాల్గొన్నారు,

# వనజలో ఓకే కుటుంబంలో విషాదం



**జియమ్మవలస జనవరి 23. పెన్ పవర్.** వనజ గ్రామంలో విషాదం ఓకే కుటుంబంలో భార్య భర్త,ఇద్దరి చిన్నారులతో ఆత్మహత్య కు పాల్పడంతో ముగ్గురు మృతి చెందగా మరొక్కరి పరిస్థితి విషమంగా ఉంది.స్థానికులు ఇచ్చిన సమాచారం మేరకు.జియమ్మవలస మండలం వనజ గ్రామంలో నివాసముంటున్న మీనక మధు సుధన్(35)భార్య సత్యవతి(30)వీరికి ముగ్గురు బాలికలు ఒక్క బాలుడు సంతానం వీరిలో ఇద్దరు బాలికలు ప్రభుత్వ వసతి గృహంలో చదువుతున్నారు.బాలుడు మోజెష్(4),బాలిక అయోషా(6),ఇద్దరు పిల్లలు తల్లిదండ్రుల దగ్గర ఉంటూ చదువుకుంటున్నారని.శుక్రవారం నాడు ఉదయం ఎనిమిది గంటల సమయమైనా వారు ఇంటి తలుపులు తెరవకపోవడంతో అనుమానం వచ్చి బంధువులు గ్రామస్తులు వారింటికి చేరుకొని తలుపులు బలవమంతంగా తెరిచి చూడగా నలుగురు విగటజీవులై పడి ఉండడం గ్రామస్తులంతా కన్నీరు మున్నీరయ్యారు.కొన ఊపిరితో ఉన్నవారిని హుటాహుటిన చిన్న మేరంగి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అప్పటికే తండ్రి మధుసుదన్,తల్లి సత్యవతి,కుమారుడు మోజేష్,మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారని కుమార్తె.ఆయోషా ను మెరుగైన వైద్య నిమిత్తం పార్వతీపురం ఏరియా ఆసుపత్రి కు తరలించగా అక్కడ వైద్యులు పరీక్షించి పరిస్థితి విషమించడంతో విశాఖపట్నం కేజీహెచ్ కు తరలించారని గ్రామస్తులు తెలిపారు.ఈ కేసు పై డి.ఎస్.పి రాంబాబు మాట్లాడుతూ.ఈ ఆత్మహత్య పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఇంకా కొన్ని విషయాలు తెలియాల్సి ఉన్నాయని ఆయన అన్నారు.

## ఘనంగా మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలు..





**గాజువాక :పెన్ పవర్ ,జనవరి 23**
రాష్ట్ర అభివృద్ధిలో కీలక పాత్ర పోసిస్తున్న మంత్రి నారా లోకేష్ మరిన్ని ఉన్నత పదవులు అదరోహించాలని , వాణిజ్య విభాగం ప్రెసిడెంట్ సందిరెడ్డి మురళి ఆశాభావం వ్యక్తం చేశారు . టీడీపీ యువ నాయకుడు , ఐటీ మరియు విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలు గాజువాక లో ఘనంగా నిర్వహించారు. టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు , నియోజకవర్గం ఎమ్మెల్యే పల్లా శ్రీనివాస్ రావు ఆదేశాలు మేరకు నియోజకవర్గం లో వాణిజ్య విభాగం కమిటీ ప్రెసిడెంట్ సందిరెడ్డి మురళి మనోహర్ ఆధ్వర్యంలో జగ్గు జంక్షన్ లో ఉన్న డిజైర్ సొసైటీ మరియు స్ఫూర్తి వెల్ఫేర్ సొసైటీ లో అనాథ బాలురు కి మధ్యాహ్న భోజనాలు ఏర్పాటు చేసారు. ఈ సందర్బంగా అధ్యక్షుడు మురళి మనోహర్ మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధి లో ప్రధాన పాత్ర పోసిస్తున్నారని, యువత కి ప్రాధాన్యత ఇవ్వటం లో ముందు ఉంటారని అన్నారు, ప్రజా సమస్యలు పరిష్కారం చేస్తూ రాష్ట్ర అభివృద్ధి కి ముందడుగు వేస్తూన్న మంత్రి నారా లోకేష్ మరిన్ని పుట్టినరోజులు చేసుకోవాలని అన్నారు. లోకేష్ పుట్టినరోజు టీడీపీ నాయకులు కార్యకర్తలు పండగలా చేసుకుంటున్నారని కార్యకర్తలు కి ప్రాధాన్యత ఇచ్చే నాయకులు లోకేష్ అని అన్నారు. ఈ కార్యక్రమం లో ఎన్. శివారెడ్డి, ప్రసాద్ చౌదరి, అజిజ్ భాష, మాటూరి రాము, మురళి మోహన్, ఎం. శ్వేతా, వర్మ, రాజు, సూర్య, ఎన్. మురళి కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# నేటి నుంచి 'విశాఖ ఉత్సవ్2026' ప్రారంభం

ఫిబ్రవరి 1 వరకు తీరప్రాంతంలో ఉత్సవ సందడి

**బ్యూరో రిపోర్ట్ పెన్ పవర్, విశాఖపట్నం , జనవరి 23:**ఉత్తరాంధ్ర ప్రాంత సాంస్కృతిక వైభవం, ప్రకృతి సౌందర్యాన్ని ప్రపంచానికి పరిచయం చేసే లక్ష్యంతో 'విశాఖ ఉత్సవ్2026' నేటి నుంచి ఘనంగా ప్రారంభమైంది. ఆంధ్రప్రదేశ్ పర్యాటక శాఖ ఆధ్వర్యంలో, కూటమి ప్రభుత్వం ఈ ఉత్సవాలను నిర్వహిస్తోంది. జనవరి 24 నుంచి ఫిబ్రవరి 1 వరకు విశాఖపట్నం, అనకాపల్లి, అల్లూరి సీతారామరాజు జిల్లాల్లో తొమ్మిది రోజుల పాటు వేడుకలు కొనసాగనున్నాయి.

'సీ టు స్కై' అనే వినూత్న కాన్సెప్ట్‌తో నిర్వహిస్తున్న ఈ ఉత్సవం ద్వారా బీచ్‌లు, కొండలు, గిరిజన సంస్కృతి, కళలు, సంగీతం, సాహస క్రీడలు, ఆహార సంస్కృతి అన్నింటినీ ఒకే వేదికపై ప్రదర్శించాలనే లక్ష్యంతో ప్రణాళికలు రూపొందించారు. విశాఖలోని 26 కిలోమీటర్ల పొడవైన తీరప్రాంతం ప్రధాన కేంద్రంగా ఈ వేడుకలు జరుగుతున్నాయి.

మొత్తం 20 వేదికల్లో 500కు పైగా కార్యక్రమాలు నిర్వహించనుండగా, 650 మందికి పైగా కళాకారులు పాల్గొంటున్నారు. ఈ ఉత్సవాల ద్వారా సుమారు రూ.500 కోట్లకు పైగా ఆర్థిక లావాదేవీలు జరిగే అవకాశముందని ప్రభుత్వం అంచనా వేస్తోంది. అలాగే 3,000 మందికి పైగా ప్రత్యక్షంగా మరియు పరోక్షంగా ఉపాధి అవకాశాలు కలుగుతాయని, 1,800 మందికి ఉద్యోగాలు లభిస్తాయని వెల్లడించింది. 500కు పైగా చిన్న వ్యాపారులు, సూక్ష్మ చిన్న మధ్య తరహా పరిశ్రమలకు తమ ఉత్పత్తులను ప్రదర్శించుకునే అవకాశం కల్పించారు.

ఈ ఉత్సవాల ద్వారా విశాఖపట్నం, అనకాపల్లి, అరకు ప్రాంతాలను ఒక సమగ్ర పర్యాటక అభివృద్ధి కారిడార్‌గా తీర్చిదిద్దే దిశగా చర్యలు తీసుకుంటున్నారు. విశాఖను గ్లోబల్ కోస్టల్ హబ్‌గా, అనకాపల్లిని హస్తకళలు మరియు వారసత్వ కేంద్రంగా, అరుకును గిరిజన సంస్కృతి, ఎకో టూరిజం, సాహస క్రీడల కేంద్రంగా అభివృద్ధి చేయాలనే లక్ష్యాన్ని ప్రభుత్వం నిర్దేశించింది.

తొమ్మిది రోజుల పాటు జరిగే ఈ వేడుకలకు దాదాపు 10 లక్షల మంది పర్యాటకులు హాజరవుతారని అంచనా. ఉదయ వేళల్లో యోగా, సైక్లింగ్, బోటింగ్, బీచ్ క్రీడలు, హాట్ ఎయిర్ బెలూన్ కార్యక్రమాలు నిర్వహించనుండగా, సాయంత్రం వేళల్లో లైవ్ కన్సర్ట్స్, సాంస్కృతిక ప్రదర్శనలు, డ్రోన్ షోలు, నైట్ మార్కెట్లు, ఫుడ్ స్టాల్స్ ప్రజలను అలరించనున్నాయి.

ప్రధాన వేదికలుగా ఆర్ కె బీచ్, ఎంజీఎం గ్రౌండ్స్, రుషికొండ, భీమిలి బీచ్‌లతో పాటు అనకాపల్లి, అరకు ప్రాంతాల్లో ప్రత్యేక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. గిరిజన ఊరేగింపులు, కాఫీ ఫెస్టివల్స్, నేచర్ వాక్స్ ప్రత్యేక ఆకర్షణగా నిలవనున్నాయి.

ఈ సందర్భంగా పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ, విశాఖ ఉత్సవ్ కేవలం ఒక కార్యక్రమం కాదని, ఇది ప్రజల పండుగగా మారాలని ఆకాంక్షించారు. గోవా కార్నివాల్ తరహాలో విశాఖను ప్రపంచ పర్యాటక మ్యాప్‌లో నిలబెట్టడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు.

పర్యాటకుల భద్రతకు అత్యున్నత ప్రాధాన్యం ఇచ్చామని, పోలీసు, అగ్నిమాపక, వైద్య, మున్సిపల్, రవాణా శాఖల సమన్వయంతో పటిష్ట ఏర్పాట్లు చేశామని అధికారులు వెల్లడించారు. ఉత్సవాల నిర్వహణకు గ్లోబల్ ప్రమాణాలకు అనుగుణంగా శ్రేయాస్ మీడియా సంస్థ సహకరిస్తోంది.



# ప్రభుత్వ వసతి గృహం బాలుర మధ్య లోకేష్ జన్మదిన వేడుక

✸ పండ్లు మిఠాయిలు పంపిణీ చేసిన కార్పొరేటర్ కెల్లా సునీత సత్యనారాయణ



**విశాఖ తూర్పు,పెన్ పవర్, జనవరి 23**:తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి రాష్ట్ర ఐటీ విద్యా మరియు మానవ అభివృద్ధి శాఖ మంత్రి నారా లోకేష్ గారి పుట్టినరోజు సందర్భంగా 13 వ వార్డు కార్పొరేటర్ కెల్ల సునీత సత్యనారాయణ ఆధ్వర్యంలో ప్రభుత్వ బాలుర వసతి గృహంలో పిల్లలకు వెలగపూడి ప్రతాప్ రుద్ర చేతుల మీదగా ఫ్రూట్స్, బిస్కెట్స్ డ్రింక్స్ పంపిణీ చేశారు.కార్యక్రమంలో పార్లమెంటు పార్టీ అధికార ప్రతినిధి ప్రోత్రకొండ ధర్మారావు,వడిసెల శ్రీను, మారీక.జక్కన్న,అడ్డూరి వెంకటరమణ.అనకాపల్లి రామలక్ష్మి, వెంకట్రావు, నాగేశ్వరరావు,పుష్ప, కళ్యాణి,రమ,లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh. Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh.
Editor: G.APPARAO, Mobile : 9059465965, RNI : APTEL/2014/58046, e-mail:penpower9@gmail.com